విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

సోమవారం 09 సెప్టెంబరు 2024 8 పేజీలు

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి

10న విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా నిరసన

కార్మిక, రైతు సంఘం నాయకులు పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపకపోతే భవిష్యత్తులో పెద్దఎత్తున పోరాటానికి కార్మిక వర్గాన్ని సన్నద్ధం చేస్తామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను విడనాడాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 10న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, నాయకులు అజయ్ కుమార్‌లు పిలుపునిచ్చారు. గుంటూరు శంకర్‌విలాస్ సెంటర్‌లో ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో కార్మికులు, రైతులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. స్థానిక బ్రాడీపేటలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిరసిస్తూ రాష్ట్రంలో జరుగుతున్న పోరాటం 1302 రోజుకి చేరిందని అన్నారు. ఒకవైపు కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపుతామని చెబుతున్నా... బీజేపీ ప్రభుత్వం మాత్రం ప్రైవేటీకరణ వైపే ముగ్గు చూపుతూ మిగతా 2 లో ...

వరద బాధితులను ఆదుకుంటాం

మంపు ప్రాంతాల్లో మంత్రి, ఎంపీ పర్యటన

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ నియోజకవర్గంలోని నందివాడ మండలంలోని వరద ముంపునకు గురైన లోతట్టు ప్రాంతాలైన చిన్నలింగాల, పెద్దలింగాల, పుట్టగుంట, చేదుర్తిపాడు ఒద్దులు మేరక, రామపురం, కుదరవల్లి, ఇల్లపర్రు, తదితర లోతట్టు ప్రాంతాలను ప్రత్యేకంగా బోట్లు ద్వారా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఎం.పి వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావులు సందర్శించి స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరు కంగారు పడవద్దని మీకు మేము అండగా ఉంటామన్నారు. గతంలో ఈ విధంగా బుడమేరు పొంగలేదన్నారు. నందివాడ మండలంలో సుమార్ 3వేల కుటుంబాలకు మిగతా 2 లో ...

కొలువుదీరిన ఏసీఏ పాలకవర్గం

అధ్యక్షుడిగా కేశినేని శివనాథ్, కార్యదర్శిగా సతీశ్‌బాబు

విశాలాంధ్ర-విజయవాడ

స్పోర్ట్స్: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) నూతన పాలకవర్గం ఆదివారం కొలువుదీరింది. ఒక్కో పదవికి ఒకరు మాత్రమే నామినేషన్ వేయడంతో వారంతా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా కేశినేని శివనాథ్ (చిన్ని), మిగతా 2 లో ...

కౌలు రైతులకు న్యాయం చేస్తాం

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

విశాలాంధ్ర-పొన్నూరు/ప్రత్తిపాడు/పెదకాకాని: కౌలు రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం. ఈ క్రాప్ బుకింగ్ పూర్తికానిచోట్ల వారంలోగా పనులు పూర్తి కావాలి. రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలైన పొన్నూరు, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లోని వెంకటకృష్ణాపురం హఫ్ పేట, అనుమర్లపూడి, తంగెళ్ళమూడి, దేవరాయబోట్లపాలెం, శేకూరు, వీరనాయకునిపాలెం, సుందరయ్య కాలనీ, ముట్లూరు ప్రాంతాలలో మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, మిగతా 2 లో ...

డిపాజిట్లు కైంకర్యం

కేటుగాళ్లను అరెస్ట్ చేసిన ఆర్‌పేట పోలీసులు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ఎస్‌బిఐ బ్యాంకును మోసం చేసి బ్యాంకు డిపాజిట్లను కాజేసిన కేటుగాళ్లను ఆర్ పేట పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ రమణరావు ఇచ్చిన ఫిర్యాదును ఛాలంజ్‌గా తీసుకుని ఇన్విస్టిగేషన్ చేసి 10 రోజుల్లో కేసును చేదించి నిందితులను మిగతా 2 లో ...

సాంఘిక నాటకాలకు 'గరికపాటి' పెద్దపీట

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రజానాట్యమండలి సాంఘిక నాటకాలకు పెద్దపీట వేసి, నాటక సంఘం ద్వారా అనేకమంది ప్రతిభావంతమైన కళాకారులను పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ గరికపాటి రాజారావు అని అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర నాయకులు గోలి సీతారామయ్య కొనియాడారు. డాక్టర్ గరికపాటి రాజారావు 61వ వర్ధంతి మిగతా 2 లో ...

తొమ్మిది రోజుల వ్యవధిలో రెండోసారి!

-ప్రకాశం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

-ఎగువ నుంచి 4,62,762 క్యూసెక్కులకుపైగా వస్తున్న వరద

-70 గేట్లను ఎత్తి సముద్రంలోకి విడుదల చేస్తున్న అధికారులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జలవనరులశాఖ ప్రకాశం బ్యారేజీ వద్ద తొమ్మిది రోజుల వ్యవధిలోనే రెండోసారి తొలి ప్రమాద హెచ్చరికను జారీ చేసింది. కృష్ణానదిపై ఎగువన ఉన్న శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింత ప్రాజెక్టులతోపాటు మున్నేరు, కీసర నుంచి ఆదివారం రాత్రి సుమారు 2,62,762 క్యూసెక్కుల వరద బ్యారేజీకి చేరింది. దీంతో బ్యారేజీ నీటిమట్టం 13.2 అడుగులకు చేరగా, అధికారులు మొత్తం 70 గేట్లను ఎత్తి 4,62,560 క్యూసెక్కులను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. కాగా, ఈ వరద మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి

పరిశ్రమ ఉత్పత్తి సామర్థ్యాన్ని రోజురోజుకు కుదించి వేస్తూ, కార్మికులను తొలగించే ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని టీడీపీ అధికారంలో ఉన్న ఈ విషయంపై నోరు మెదపకపోవడం విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్‌కుమార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు, నగర నాయకులు కె.శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, రైతు కూలీ సంఘం నాయకులు వి.నరసింహారావు, కిసాన్ ఫెడరేషన్ నాయకులు కాలువ శ్రీధర్ రావు, ఏరువాక రైతు సంఘం నాయకులు పి.కోటేశ్వరరావు, బి.ముత్యాలరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాస్ రావు, ఆవాజ్ రాష్ట్ర నాయకులు చిష్టి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకొంటాం

నష్టం జరిగిందన్నారు. బుడమేరును పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసేందుకు ముఖ్యమంత్రి రానున్న రోజుల్లో తీసుకోవడం జరుగుతుందన్నారు. కనీవిని ఎరుగని రీతిలో బుడమేరుకు వచ్చిన వరద ఎన్టీఆర్,కృష్ణాజిల్లాలను అతలాకుతలం చేసింది: రోజులుగా నీటిలోనే అనేక ప్రాంతాలు ఉన్నాయి. వైకాపా ప్రభుత్వంలో ఆ పార్టీ నేతల ఆక్రమణలు, మట్టి దోపిడీతో బుడమేరు గట్లను బలహీనపరిచారు. విపత్తుల వేళ ప్రజల వద్దకు వచ్చి ధైర్యం చెప్పాల్సింది పోయి. రాజకీయాలు చేయడం సిగ్గుచేటున్నారు. వరద ప్రభావంలో నష్టపోయిన అందరిని పూర్తి స్థాయిలో ఆదుకుంటాం. ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారిణి పద్మావతి, నందివాడ మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, తదితర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు న్యాయం చేస్తాం

బూర్ల రామాంజనేయులతో కలిసి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా నీట మునిగిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి పెట్టుబడి, నష్టం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. వెంకటకృష్ణాపురం లోని నీట మునిగిన పొలాలను పరిశీలించిన అనంతరం మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా డ్రైన్ల నుండి పూడిక తీత తీయకపోవటం వలన విపరీతంగా నీరు పొంగి పొలాలను ముచ్చెత్తడం జరిగిందన్నారు. 80 నుంచి 90 శాతం కౌలు రైతులే పంటలు పండిస్తున్నారని, ఎకరాకు 15వేల నుండి 20వేల రూపాయల వరకు ఎరువులు కొనుగోలు, పంటకు పెట్టుబడి పెట్టడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వల్ల జిల్లాలో అపార పంటనష్టం జరిగిందని, పంటనష్టం పై ఎన్యుమరేషన్ జరుగుతున్నదన్నారు. తాత్కాలిక అంచనా ప్రకారం 33వేల హెక్టార్లలో వ్యవసాయ పంటలు, అలాగే 3,500 హెక్టార్లలో హార్టికల్చర్ పంట నష్టం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు వడ్లమాని మార్కండేయ బాబు, బొర్రా రామారావు, వలివేటి మురళీకృష్ణ, రెవెన్యూ డివిజనల్ అధికారి పి.శ్రీకర్, జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి వేణుగోపాల్, ఇరిగేషన్ అధికారులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

కొలువుదీరిన ఏసీఏ పాలకవర్గం

ఉపాధ్యక్షుడిగా పి.వెంకట రమణ ప్రశాంత్, కార్యదర్శిగా సానా సతీష్ బాబు, జాయింట్ సెక్రటరీగా పి.విష్ణు కుమార్ రాజు, కోశాధికారిగా దండమూడి శ్రీనివాస్, కౌన్సిలర్‌గా డి. గౌర్ విష్ణు తేజ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు విజయవాడలోని ఓ హోటల్‌లో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక సాధారణ సమావేశంలో ఏసీఏ ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ వెల్లడించారు.

వరద బాధితులకు రూ.కోటి విరాళం

వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయ నిధికి రూ. కోటి విరాళాన్ని ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ ప్రకటించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో క్రికెట్‌కు వసతులు కల్పిస్తాం. ఇప్పటివరకు విశాఖపట్నం ఒక్కటే అంతర్జాతీయ మ్యాచ్‌లకు వేదికగా ఉంది, భవిష్యత్తులో మంగళగిరితో పాటు మరిన్ని జిల్లాల్లోనూ జాతీయ మ్యాచ్‌లు నిర్వహించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

'టీజీవీఎస్' వరద బాధితులకు రూ.1 లక్ష విరాళం

విశాలాంధ్ర-గన్నవరం : విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో వరద బాధితులకు సహాయార్థం గన్నవరం టి జి వి ఎస్ కల్చరల్ అసోసియేషన్ క్లబ్ రాయ్‌నగర్ ఆధ్వర్యంతో సీఎం రిలీఫ్ ఫౌండ్‌కు రూ. 1 లక్ష చెక్కును సీఎం చంద్రబాబు నాయుడుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టి జి వి ఎస్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు యెలినేని శ్రీనివాసరావు, సెక్రటరీ బొబ్బా శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ యం వి ఎల్ ప్రసాద్ , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భోజనం కోసం కార్మికుల ఆందోళన

కార్మికులకు భోజన వసతి కల్పించండి : సీహెచ్ కోటేశ్వరరావు డిమాండ్

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం: వారం రోజులుగా భారీ వర్షాలు, వరదల విపత్తులో చిక్కుకొని ఆకలి మంటలతో అలమటిస్తున్న ప్రజల ఆరోగ్యమే పరమావధిగా తమ ఆరోగ్యాలను కూడా లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు కనీసం భోజన సౌకర్యం కూడా కల్పించకపోవడం దారుణమని తక్షణమే ఈ విపత్తు నుండి బయటపడేంత వరకు ఈ కార్మికులకు భోజన ఏర్పాట్లు సంబంధిత అధికారులు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. మూడు నెలలుగా వేతనాలు లేక, వేధిస్తున్న వర్షాలు, వరదలతో కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో ఉన్న పారిశుధ్య కార్మికులు ఆకలి తట్టుకోలేక ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) అనుబంధశాఖ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ సబ్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. దీంతో సబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు కల్పించుకొని భోజనాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన మరళా ఆందోళన విరమించి విధులకు వెళ్లినప్పటికీ మూడు గంటల వరకు బోజనాలు పెట్టకుండా కేవలం ఉప్మా మాత్రమే ఏర్పాటు చేయగా మాకక్కర్లేదని పస్తులుండి పనులు చేస్తామని ఏవరి విధులకు వారు వెళ్లిపోయారని సీహెచ్ కోటేశ్వరరావుకు యూనియన్ నాయకులు ఈ పరిస్థితులను ఫోను ద్వారా తెలిపారు. వెంటనే కోటేశ్వరరావు మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడగా రేపటి నుండి బోజనాలు ఏర్పాటు చేస్తామని, అలాగే అవసరమైన రక్షణ పరికరాలు కూడా అందజేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి టి. నరశింహారావు, యూనియన్ నాయకులు మధుసూదనరావు, తిరుపతిరావు, ఎం.గోపి, టి.నాగమణి, లాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు డిపాజిట్లు కైంకర్యం

కోర్టుకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే కొంత కాలం క్రితం వేమూరి లక్ష్మీ తులసి మరణించడం జరిగింది. ఆమె పేరుపై ఉన్న బ్యాంకు డిపాజిట్లు, లాకర్ లో ఉన్న నగదు, బంగారం తన చెల్లెలు రమాసుందరిని నామినిగా పేర్కొంది, అత్యాశతో పలు వ్యసనాలకు లోనై సంకుచిత మనస్తత్వం ఉన్న ప్రధాన నిందితుడు కట్టా దుర్గ ప్రోత్సాహంతో కాత్యాయని అనే మహిళకు అత్యాశ చూపించి కాత్యాయని పేరును రమాసుందరిగా మార్చి నకిలీ పత్రాలు, నకిలీ కార్డులతో 56 లక్షల రూపాయల బ్యాంకు నుండి దోచుకోవడం జరిగింది. ఇది తెలిసి ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ రమణరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. జాతీయ బ్యాంకులను మోసం చేసిన కేసులో కట్ట దుర్గ, కాత్యాయని, ఫణీంద్ర, మహేష్ లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టిన 10 రోజుల్లో నిందితులను న్యాయస్థానం ముందు నిలబెట్టారు. విచారణలో పాల్గొన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏసుబాబు, ఎస్సైలను, కానిస్టేబుల్స్‌ను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నగరంలోని పలువురు ప్రముఖులు పోలీసుల పనితీరును ప్రశంసించారు.

సాంఘిక నాటకాలకు 'గరికపాటి' పెద్దపీట

సందర్భంగా పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ సీపీఐ కార్యాలయంలో ఆదివారం డాక్టర్ గరికపాటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సభకు ముఖ్యఅతిథిగా హాజరైన గోలి సీతారామయ్య మాట్లాడుతూ డాక్టర్ గరికపాటి రాజారావు ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు సాంస్కృతిక రంగంలో ఒక ప్రభంజనం సృష్టించిన సినీ దర్శకుడు, గొప్ప కళాకారుడు అని కొనియాడారు. ప్రజానాట్యమండలి నాయకులు కంచర్ల కాశయ్య మాట్లాడుతూ డాక్టర్ గరికపాటి రాజారావు కళ కోసం కాదు కళ ప్రజల కోసం అనే నినాదంతో తన తుది శ్వాస విడిచే వరకు కూడా పనిచేశారని అన్నారు. మాజీ ఎంపీడీఓ ఆదినారాయణ మాట్లాడుతూ డాక్టర్ గరికపాటి రాజారావు వృత్తిరీత్యా వైద్యుడని, ఉచిత వైద్య సేవలు అందించడానికి విజయవాడలోని పోరంకిలో ప్రజా వైద్యశాల నెలకొల్పి ఫీజులు తీసుకోకుండా మందులు కూడా తానే ఉచితంగా కొనుగోలు చేసి రోగులకు సేవ చేసేవాడని కొనియాడారు. తను ఆర్థికంగా దెబ్బతిన్న పేదవారికి ఉచిత వైద్య సేవా అందిస్తూనే ఉండేవాడని అన్నారు. తొలుత సందుపట్ల భూపతి డాక్టర్ గరికపాటి రాజారావుపై పలు గేయాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఎస్సీ, ఎస్టీ రైట్ యాక్ట్ రాష్ట్ర కార్యదర్శి కారుమంచి రామారావు, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, న్యాయవాది సురేష్, గంజి వెంకయ్య, కాకర్ల నరసింహారావు, బూసి గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో వినాయక చవితి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పూజా సమయంలో వాతావరణం అనుకూలంగా ఉండటంతో ఈ వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో జరిగాయి. "ఓ బొజ్జ గణపయ్య నీ బంటునేనయ్య.."అంటూ ఇండ్ల వద్ద,పందిళ్లలో ఈ వేడుకలు నిర్వహించారు. పూజల అనంతరం విపరీతంగా వర్షం కురవడంతో కోసూరులో తొలి రోజు నిమజ్జనం నిర్వహించగా, కూచిపూడి శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ రాజగోపాలస్వామి మందిర ప్రాంగణంలో ఏర్పాటుచేసిన మట్టి విగ్రహాన్ని ఆదివారం సాయంత్రం నిమజ్జనం చేశారు.

కొండలమ్మను దర్శించుకున్న భక్తులు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: వేమవరంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ఆదివారం సందర్భంగా శ్రీ అమ్మవారిని సుమారు 5,000 మంది భక్తులు దర్శించుకొని, శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనియున్నారు. శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా అమ్మవారి దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ కానూరి సురేష్ బాబు ఏర్పాట్లను పరిశీలించారు.

ఓజోన్, ఓజెన్ బ్రాండ్ అనధికారిక వినియోగంపై నిషేధాజ్ఞను జారీ చేసిన ఢిల్లీ హైకోర్టు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రముఖ ఆర్కిటెక్చరల్ హార్డ్‌వేర్ ఫిట్టింగ్‌లు, సెక్యూరిటీ సొల్యూషన్స్ ప్రదాత ఓజోన్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్, తమ ట్రేడ్‌మార్క్, డిజైన్, కాపీరైట్ ఉల్లంఘన సంఘటనలను ఢిల్లీ హైకోర్టుకు నివేదించటంతో పాటుగా చట్టపరమైన చర్యలను తీసుకోవాల్సిందిగా అభ్యర్థించింది. ఆగస్టు 9న ఢిల్లీ హైకోర్టు ఓజోన్ కు అనుకూలంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కంపెనీ అనుమతి లేకుండా ట్రేడ్‌మార్క్ ఓజోన్, ఓజెన్ సంబంధిత మెటీరియల్‌లను ఉపయోగించరాదని స్పష్టం చేసింది. మరొక కేసులో, హార్డ్‌వేర్ ఉత్పత్తుల కోసం ట్రేడ్‌మార్క్ ప్లస్ ఓజెన్ ను ఉపయోగించడాన్ని నిషేధిస్తూ, హైదరాబాద్‌లోని క్లాసిక్ గ్లాస్ అండ్ హార్డ్‌వేర్‌పై ఢిల్లీ కోర్టు శాశ్వత నిషేధాన్ని విధించింది.

సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయానికి ఏసీలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కూచిపూడి లోని రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు పమిడిముక్కల మండలం పెనుముత్కుకుచెందిన దాతలు లక్ష రూపాయలు విలువ గల జనరల్ ఏసీలనుఅందజేశారు. దండమూడి పాపయ్య లలిత కుమారి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు భాస్కరరావు (సాయి),శేషగిరిరావు వితరణ చేసినఏసీలనువారికుటుంబానికి చెందిన తిలక్ (కూచిపూడి) ద్వారా ఏవో జొన్నలగడ్డ హనుమకుమార్.కు అందజేశారు.

వరద బాధితులకు భోజనం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మోపర్రు తదితర గ్రామాల ప్రజలను అధికారులు పెదపారుపూడి జెడ్పీ పాఠశాలలో పునరావాసం కొరకు తరలించిన విషయం తెలుసుకున్న గుడివాడ దివంగత ఎమ్మెల్యే కఠారి సత్యనారాయణ తనయుడు, మాజీ మంత్రి కఠారి ఈశ్వర్ కుమార్ సోదరుడు కఠారి రామ్ కుమార్ తన సొంత నిధులు వెచ్చించి సుమారు 200 మంది వరద బాధితులకు ఒకరోజు భోజనం తయారు చేయించి వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చాపరాల పున్నయ్య చౌదరి, పునుకొల్లు కన్నబాబు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మృదంగ విద్వాన్ పిఎస్వి మురళీకృష్ణ కు సన్మానం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : తెలుగు కళావాహిని, కామ్రేడ్ జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి, సంగీత సామ్రాట్ కళా సంస్థ, కెవి బ్రహ్మానందం కళా సంస్థ ల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై చింతకాయల చిట్టిబాబు నిర్వహించిన కార్యక్రమంలో మృదంగ విద్వాంసుడు పిఎస్వి మురళీకృష్ణకు ఘన సన్మానం జరిగింది. సభాధ్యక్షులుగా గోళ్ళ నారాయణరావు ముఖ్య అతిథిగా పద్మశ్రీ దండమూడి సుమతీ రామ మోహనరావు, డాక్టర్ కమ్ముల శేషు కుమార్, శింగంశెట్టి చంద్రశేఖర్, ప్రసూన రామన్ తదితరులు హాజరై మృదంగ విద్వాంసుని ప్రతిభను కొనియాడుతూ సన్మానం చేశారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆహారం, పాలు పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భగత్‌సింగ్ ఫాలోవర్స్ టీ రెస్క్యూ టీం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆహారం, బిస్కెట్స్, పాలు పంపిణీ చేశారు. వారం రోజుల నుంచి విజయవాడ నగరం వరదల్లో పసిపిల్లల నుంచి పండు వృద్ధుల వరకు ఇళ్లల్లో మునిగిపోయిన ప్రాంతాల్లో ఏఐఎస్ఎఫ్ నాయకత్వం స్వయంగా నీళ్లల్లోదిగి ఇళ్ల వద్దకు వెళ్లి వాళ్లకి తినడానికి ఆహారం , తాగడానికి నీరు , పాల ప్యాకెట్లు అందిస్తున్న కార్యక్రమాన్ని సోషల్ మీడియా వేదికలో చూసిన మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీ.రంగన్న వెంటనే స్పందించి తన వంతు బాధ్యతగా ఎమ్మిగనూరు పట్టణంలో వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్స్ సమీకరించి ఎమ్మిగనూరు పట్టణం నుంచి బస్సు ద్వారా విజయవాడకు సీపీఐ ఎమ్మిగనూరు నగర సహాయ కార్యదర్శి ద్వారా అందజేశారు. ఏఐఎస్ఎఫ్ విజయవాడ నగర సమితి నుంచి అభినందనలు తెలియజేస్తూ ప్రత్యేకంగా సీపీఐ ఎమ్మిగనూరు నగర సమితికి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని కోరారు. రంగన్న విద్యార్థి నాయకత్వం దశలో చురుగ్గా తన శైలిలో విద్యారంగా సమస్యలపైనే కాకుండా సమాజంలో ఎక్కడ ఎవరికి ఆపద వచ్చినా మనం ఆదుకోవాలి అని తన కింద ఉన్నటువంటి కార్యకర్తలకు ,నాయకత్వానికి నేర్పుతూ రాష్ట్ర మొత్తాన్ని నడిపించిన నాయకుడు కామ్రేడ్ జి రంగన్న ... ఇప్పటికీ ఏఐఎస్ఎఫ్ నాయకత్వాన్ని అభినందిస్తూ ఏఐఎస్ఎఫ్ అంటే పోరాటలే కాదు సేవ కూడా చేస్తుంది నీ విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపుతూ సరైన మార్గంలో తన సూచనలు సలహాలు ఇస్తూ నడిపిస్తున్నటువంటి మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకుడు.

మున్నేరుకు పెరుగున్న వరద ఉధృతి

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ మున్నేరు పరివాహక ప్రాంతాల్లో అధికారులు మైక్ ద్వారా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు వరద ప్రభావిత గ్రామాలు కంచల, ఐతవరం, దాములూరు సహా పలు గ్రామాల ప్రజలను అలెర్ట్ చేసి చేసిన అధికారులు.ప్రస్తుత నందిగామ మున్నేరు కు 65000 క్యూసెక్కుల నీరు వస్తుందన్న అధికారులు 2 లక్షల వరద నీరు వస్తే హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి పై నీరు వచ్చే అవకాశం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

యాచకులు మధ్య గొడవ.. ఒకరు హత్య

విశాలాంధ్ర-పమిడిముక్కల: వీరంకిలాకు లో యాచన చేస్తూ జీవించే ఇరువురు మధ్య మాటా మాటా పెరిగి ఒకరి హత్య కు గురైన సంఘటన.ఆదివారం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పైడికొండలపాలెం కి చెందిన గుమ్మడి ప్రకాష్ రావు(56)ను మేడూరు కి చెందిన చందోలు రాజశేఖర్ నాపరాతి తో తలపై గట్టిగా కొట్టడంతో ప్రకాష్ రావు అక్కడ కక్కడే మృతి చెందాడు. ఇరువురు కుటుంబాలతో సంబంధం లేకుండా యాచన చేస్తూ జీవనం సాగిస్తున్నరని ఆదివారం రాత్రి ఇరువురూ మద్యం సేవించి వీరంకిలాకు లో అగినపర్రు రోడ్డులోని బస్ షెల్టర్ లో వుండగా ఇరువురి మధ్య మాటా మాటా పెరిగి తగాదా తీవ్రస్థాయిలో పక్కనే ఉన్న నాప రాయితో ప్రకాశరావు తలపై గట్టిగా కొట్టడంతో తీవ్ర రక్తస్రావంతో మృతి చెందారు. దీనిపై పమిడిముక్కల సి.ఐ. వై.చిట్టిబాబు ఎస్ఐ బి.శ్రీను సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతుని శవపరీక్ష నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాల కు పంపి హత్య చేసిన ముద్దాయి చందోలు రాజశేఖర్‌ని అదుపులోనికి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీను తెలిపారు.

వద్దంటే మొండిగా వెళ్లాడు. 'గల్లంతైయ్యాడు'.!

విశాలాంధ్ర-ఉయ్యూరు:- ఉప్పులూరు గన్నవరం రోడ్డు లోని బుడమేరు వాగు లో ... కారుతో పాటు ఓ వ్యక్తి కొట్టుకుపోయిన సంఘటన శనివారం రాత్రి జరిగింది.పెదన కు చెందిన కలిదిండి ఫణికృష్ణ (44) హైదరాబాద్ లోసా ఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు. పండుగ కు వచ్చి గన్నవరం లోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వచ్చే సమయంలో ఉప్పులూరు వద్ద బుడమేరులో కారుతో పాటు గల్లంతైయ్యాడు. బుడమేరు ప్రవాహం ఎక్కువగా ఉందని, ఉప్పులూరు మీదగా వెళ్ళవద్దని స్థానికులు వారించిన ఫణి వినలేదని చెబుతున్నారు. నీటి ప్రవాహం లో కారు చెట్టుకు చిక్కుకున్న. ఫణి మాత్రం గల్లంతైయ్యాడు. ఉదయం నుంచి ఎన్డీఆర్ఎఫ్ దళాలు గాలింపు చర్యలు చేపట్టారు.

వరద బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట: అకాల వర్షాలతో నిరాశ్రయులైన వారికి సాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని యునైటెడ్ యూత్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ (యు వై డబ్ల్యు ఓ) అధ్యక్షులు నీల సురేష్‌అన్నారు. విజయవాడ లోని సింగ్‌నగర్, కబేలా, వించిపేట ,నైజాం గేట్, జ్యోతి నగర్, రాజేశ్వరినగర్‌తో వరద బాధితుల కోసం (యు వై డబ్ల్యు ఓ) ఆధ్వర్యంలో సుమారు 200 కుటుంబాలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లోని బాధితులు తిరిగి యథాస్థితికి వచ్చేందుకు ఎవరి వంతు తోడ్పాటు వారి అందించడం కర్తవ్యంగా భావించాలన్నారు.

రాజశేఖర్ రెడ్డి విగ్రహం ధ్వంసం !

విశాలాంధ్ర-కంచికచర్ల: కీసర గ్రామంలో 65వ జాతీయ రహదారిపై ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు పరిటాల రాము మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే అధికార పక్షం వాళ్ళు విగ్రహాన్ని ధ్వంసం చేశారని ఆరోపించారు.దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కంచికచర్ల పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరుగు తుందని తెలిపారు.

వరద బాధితుల సహాయ చర్యల్లో భాస్కరరావు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ అజిత్‌సింగ్ నగర్ ప్రజలకు కార్పొరేషన్ ట్యాంకర్ ద్వారా మంచినీరు పర్యవేక్షించారు. సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కేవీ.భాస్కరరావు దగ్గరుండి ట్యాంకర్ ద్వారా ప్రజలకు మంచినీరు అందించారు. ఈ సందర్భంగా కేవీ.భాస్కరావు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం అందించేందుకు సీపీఐ ముందుంటుందన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ప్రతి బాధ్యత అన్నారు.

బిల్డింగ్ వర్కర్ యూనియన్ సభ్యుడు అప్పారావు మృతి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బిల్డింగ్ వర్కర్ యూనియన్ సభ్యుడు గిరి అప్పారావు(40) అనారోగ్యంతో మృతి చెందారు. వర్కర్ యూనిన్‌లో సభ్యునిగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అభివృద్ధి కోసం ఆయన కృషి చేశారు. యూనియన్ చేసిన అనేక పోరాటలో ఆయన పాల్గొని వర్కర్స్ అభివృద్ధి కోసం పాటుపడ్డారు. సమగ్ర చట్టం కోసం సాగిన పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. మృతదేహంపై ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు యూనియన్ పతకాన్ని కప్పారు. జిల్లా బిల్డింగ్ వర్కర్స్ కార్యదర్శి సోనరాజులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగర నాయకులు ఏసు వారి కుటుంబానికి యూనిన్‌తో రూ. 10వేలు ఆర్థిక సాయం అందించారు. వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలిపారు. స్థానిక కార్మికులు, వారి కుటుంబ సభ్యులు అంతిమ యాత్ర పాల్గొన్నారు.

నేటి నుంచి స్కూల్స్... ముంపు ప్రాంతాల స్కూల్స్‌కు సెలవు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నేటి నుంచి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్ యథావిధిగా పనిచేస్తాయని జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే పూర్తిగా నీటి ముంపు, పునరావాస కేంద్రాలుగా ఉన్న పాఠశాలలకు మాత్రమే సెలవు ప్రకటించినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రస్తుత భౌతిక స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, విద్యార్థుల భద్రతలను దృష్టిలో పెట్టుకుని అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతికి తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సుబ్బారావు తెలిపారు.

ఉప్పులూరులో పునరావాస కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర-ఉయ్యూరు:- పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలంలోని ఉప్పులూరు, మంతెన పునరావాస కేంద్రాలను ఆదివారం కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావుతో కలిసి పరిశీలించారు. ఉప్పులూరు గోడౌన్లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అందుతున్న సదుపాయాలపై బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీతో కలిసి ఆయన బాధితులకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు. పక్కనే ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. అవసరమైన వారికి అందిస్తున్న వైద్య సేవలపై ఆయన వైద్య సిబ్బందిని ఆరా తీశారు. అదేవిధంగా మంతెనలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. తెన్నేరులోని గ్రామ ప్రజలు ఎవరూ కూడా బుడమేరు వంతెన వైపు రాకపోకలు సాగించకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు రహదారికి అడ్డంగా ముళ్లకంచెలు లేదా ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో రాకపోకలను నిషేధించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట: విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆధ్వర్యంలో తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం విరాళం అందించారు. ఒక రోజు మూల వేతనాన్ని సీఎం సహాయనిధికి అందజేసిన తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం నాయకులు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో సీఎం చంద్రబాబు నాయుడును కలిసి ఒకరోజు మూల వేతనాన్ని అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వర్లరావు, ఇతర నేతలు పాల్గొన్నారు.

విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా నరహరిశెట్టి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయ వాడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా నరహరిశెట్టి నరసింహారావు మూడవసారి నియమితులయ్యారు. పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆశీస్సులతో, ఏ.ఐ.సీ.సీ. నరహరిశెట్టి నరసింహారావుని సిటీ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించింది. ఈ మేరకు ఏ.ఐ.సీ.సీ. జనరల్ సెక్రెటరీ కె.సి.వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు, దీనితో సిటీ కాంగ్రెస్ అధ్యక్షునిగా నరహరిశెట్టి నరసింహారావు మూడవసారి నియమించారు. ఎంతోమంది ఈ పదవి కోసం పోటీపడినప్పటికీ నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవి నరహరిశెట్టి నరసింహారావు ని వరించడం సంతోషకరమని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భారీవర్షాలకు నేలకూలిన భారీ వృక్షం

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలంలో శనివారం మధ్యాహ్నం ఆకస్మికంగా కురిసిన వర్షానికి మొవ్వఛల్లపల్లి రోడ్డు లోని భారీ వృక్షం నేలకొరకడంతో ట్రాఫిక్ తీవ్రఅంతరాయం ఏర్పడింది. ఈ విషయాన్ని తెలుసుకున్న కూచిపూడి పోలీసులు, మొవ్వ గ్రామ పంచాయతీ, రెవెన్యూ శాఖ ఆ ప్రాంతానికి తరలి వెళ్లి వర్షంలోనే రోడ్డుపై అడ్డంగా పడిపోయిన చెట్టును తొలగించి వాహనాల రాకపోకలకు మార్గాన్ని సుగమం చేశారు. ఈ తొలగింపు చర్యలలో కూచిపూడి ఎస్సై ఎం సుబ్రహ్మణ్యం, మొవ్వ గ్రామపంచాయతీ కార్యదర్శి కే. సోమేశ్వరరావు, హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గురిందపల్లి బాబురావు, తదితరులతోపాటు ఆయా శాఖ. సిబ్బంది పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE XIII ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: GAJUWAKA M.O.P. 370/2023
Between:
Uggini Hari Krishna ...Petitioner
And
Vishnu Kumar & 2 others ...Respondents
NOTICE
To,
Respondent No.2:
M/s. Ganesh Transports, Rep. by its Proprietor Sri V. Vijaya Ram Prasad, Hindu, aged not known but major, R/at D.No.22-109, Jaladi Sridhar Nehru Nagar, Nandigama, NTR District, Andhra Pradesh. (Owner of Lorry bearing Reg. No. AP 16 TE 4554)
Please take notice that the above MOP filed by the petitioner against you & 2 others for grant of compensation of Rs.12,00,000/- on account of the injuries sustained by him in a motor accident on 25-05-2022 at about 17:30 hours, Aganampudi Bus Stop, Aganampudi, Gajuwaka, Visakhapatnam, caused through your vehicles Lorry bearing No. AP 16 TE 4554, and the matter stands posted to **30-09-2024** for your appearance. If you have any objection you may attend either personally or through an Advocate before the above said Court on **30-09-2024 at 10:30 A.M.**, failing which the matter will be decided exparte in your absence.
(By Order of the Hon'ble Court)
R. GANESWARA RAO, Advocate
Visakhapatnam. **Cell: 9000663664**

కాల్వల్లో గుర్రపుడెక్క తొలగించాలి

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని వడ్లమన్నాడు డ్రైనేజీని ఆదివారం ఉదయం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావుతో కలిసి పరిశీలించారు. జిల్లాలో ఇటీవల కురిసిన అధిక వర్షాలు, ముంచెత్తిన వరదలతో పంట కాలువలతో పాటు డ్రైనేజీలు పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే రాము వడ్లమన్నాడు వద్ద డ్రైనేజీని పరిశీలించి రైతులతో మాట్లాడారు. తమ పంట పొలాల్లోని నీరు డ్రైనేజీలోకి వెళ్లకపోగా ఎగదన్నుతోందని, మరోపక్క పంట కాలువలు పొంగి ప్రవహించి పంటచేలల్లోకి చేరి మునకన పడుతున్నాయని, తగిన చర్యలు తీసుకోవాలని రైతులు ఎమ్మెల్యే రాముని, కలెక్టర్‌ని కోరారు. ఈ క్రమంలో వారు పొక్లెయిన్‌తో డ్రైనేజీలోని గుర్రపుడెక్క తొలగింపు, పూడికతీత పనులను పరిశీలించి అందుకు సంబంధించిన పురోగతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి ప్రవాహ తీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఎమ్మెల్యే రాము, కలెక్టర్ బాలాజీ పలు సూచనలు చేశారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో రాము పర్యటించగా కొంతమంది రైతులు రామును కలుసుకుని సీజన్ కు ముందే మండలంలోని కాలువలన్నింటిలో తూడు కాడ తొలగించడంతో భారీ నష్టం తప్పిందని ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము రైతులతో మాట్లాడుతూ పనిచేసే ప్రభుత్వం వస్తే ప్రజలకు ఎంత మంచి చేయవచ్చు అని సీఎం చంద్రబాబు చూపించారని అన్నారు. చరిత్రలో ఎన్నడూ చూడని వరదను మనందరం కలిసికట్టుగా ఎదుర్కోవాలి అని పిలుపునిచ్చారు. ఈ పర్యటన మండల టిడిపి అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, గుడ్లవల్లేరు మండల టిడిపి, జనసేన పార్టీల నాయకులు, రైతులు, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొత్తవరం పునరావాస కేంద్రం తనిఖీ

మండలంలోని కౌతవరం పునరావాస కేంద్రాన్ని ఆదివారం గుడివాడ నియోజకవర్గ శాసన సభ్యులు వెనిగండ్ల రాము జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావుతో కలిసి సందర్శించారు. పునరావాస కేంద్రంలో బాధితులకు అందిస్తున్న ఆహార రుచిని, సూచిని ఎమ్మెల్యే రాము స్వయంగా తిని పరిశీలించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ మీ సంరక్షణ కోసమే ఇదంతా చేస్తున్నామని, అధికారులతో సహకరించి పరిస్థితులు సాధారణస్థితికి వచ్చేంతవరకు పునరావాస కేంద్రంలోనే సురక్షితంగా ఉండాలని బాధితులకు సూచించారు.

వెయ్యి మందికి భోజనాలు : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : నందివాడ మండలంలో వరద ముంపు గ్రామాల్లోని బాధిలకు టిడిపి రూరల్ మండలం నాయకులు 1000 మందికి భోజనాలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాయం వద్ద నందివాడ మండలంలో వరదల కారణంగా ముంపు గ్రామాలకు టిడిపి రూరల్ అధ్యక్షులు వాసే మురళీ, అట్లూరి రమణప్రసాద్, కర్రే వెంకటగిరి, అంగడాల వీర్రరాజు, అంగడాల శ్రీను, సురపనేని రామకృష్ణ, సమ్మెట అశోక్, రసీద్ బేగ్, సీపూడి సుబ్బారావు, రజనీకాంత్, రజీంత్, రూరల్ మండల నాయకుల వితరణతో 1000 మందికి భోజనలను పంపించే వాహనంలోని భోజనాలను ఎమ్మెల్యే రాము పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కర్యకర్తలు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే తాతయ్య పర్యటన

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : వర్షాలతో పట్టణ శివారు ప్రాంతాలైన డాంగే నగర్, కాకాని నగర్, తొర్ర గుంట పాలెం, క్రిస్టియన్ పేట, మిట్ట గూడెం తదితర ప్రాంతాలు వరద ముంపుకు గురైనాయి.ఆదివారం స్థానిక శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మునిసిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు తో కలిసి వెళ్లి వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించి అక్కడి ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ముఖ్యం గా వరద సమస్యను త్వరగా పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ రావు, వార్డు ఇంచార్జ్ మరియు ఇతర వార్డ్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

గత పాలకులు తప్పిదం వల్లనే వరద శాపం

పేట చరిత్రలోనే ఎన్నడూ ముంపుకు గురి కానటువంటి ప్రాంతాలు గత పాలకులు, అధికారులు చేసిన తప్పిదాల వలన ఆయా ముంపుకు గురై ఈరోజు ప్రజలకు శాపంగా మారిందని ఎమ్మెల్యే తాతయ్య అన్నారు. జగ్గయ్యపేట పట్టణ నడి బొడ్డున ఉన్న ఊర చెరువుకు వరద ఉధృతి పెరగడంతో శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు నిండిన అనంతరం ఎటువైపూ నీరు పారకుండా చేయడం వలన నీరు నిల్వ ఉండి ఎగతన్నడం మరియు ఒక్కసారిగా పొంగి వరద లోతట్టు ప్రాంతాలకు వెళ్లి ప్రజలకు నష్టం కలిగించే విధంగా ఉందని అన్నారు. చెరువుని ఈ విధంగా చేసినటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా చెరువుని మరల పునరుద్ధరించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

వరద బాధితులకు జై భీమ్ యూత్ సాయం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: పెంజెంద్ర గ్రామానికి చెందిన జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో వరద బాధితులకు ఆహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గుడివాడ వికెఆర్ అండ్ వివిఎన్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉంటున్న 350 మంది నందివాడ మండలంలోని వివిధ గ్రామాల వరద బాధితులకు ఆహారాన్ని మరియు చీరలు పంపిణీ చేశారు.

వరద బాధితులకు నిత్యావసరాలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : మండలంలో వరదకు గురి అయిన గ్రామాల్లో హైదరాబాద్ కు చెందిన సంసేషనల్ సంస్థ ఎండి తాళ్లూరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. విజయవాడ, పెనుగంచిప్రోలు లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు గ్రామ టిడిపి అధ్యక్షులు కొత్తపల్లి సతీష్, తిరుపతమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ కర్ల వెంకటనారాయణ. మాదినేని వెంకటరావు. కర్ల నాగేశ్వర రావు, తాటిపూడి సత్యం. మాజీ జెడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి నూతలపాటి కృష్ణ, గింజుపల్లి గోపి. మాజీ సర్పంచి జిల్లేపల్లి సుధీర్. బొల్లం లింగయ్య తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది సర్వే

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో వర్షాలకు నీరు చేరినఇండ్ల వివరాలు సేకరణలో రెవెన్యూ సిబ్బంది ఆదివారం సర్వే నిర్వహించారు. 21 గ్రామాలలో పల్లప్రాంతాలలో వర్షపు నీరు చేరటం, గోడలుచెమ్మగిల్లటం తదితర అంశాలపై సర్వేలు నిర్వహించారు. ఈ దశలో కూచిపూడి లో 3, నిడుమోలు ఎస్టీ కాలనీలలో 17, చినముత్తేవిలో 34ఇళ్లలోనీరు చేరగా అందులో 23 రోడ్డు పక్కన పోరంబోకు లో వేసుకున్న ఇళ్ళు కాగా 11 పట్టా భూములఇళ్ళుగా గుర్తించినట్లు తెలిసింది. అలాగే కాజ శివారు మందపాలెంలో10, కళాయిగుంటలో 3 ఇళ్లల్లో గోడలు చెమ్మగి లినట్లు రెవెన్యూ అధికారుల పరిశీలనలో తేలింది. ఇదే విషయాన్ని ఆయా గ్రామ రెవెన్యూ అధికారులు తహశీల్దార్ కార్యాలయంలో నివేదిక అందజేసినట్లు తెలిసింది.

నష్టపోయాం ఆదుకోండి!

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ వరదల్లో నష్టపోయిన కుమ్మర (శాలివాహన) కుటుంబాలకు ప్రభుత్వం చేయూత అందజేసి ఆదుకోవాలని సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నామని మాజీ ఎమ్మెల్సీ, ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షులు ఐలా పురం వెంకయ్య ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 1,2 తేదీల్లో వచ్చిన వరదల్లో నగర ప్రజలు తీవ్రంగా నష్టపోయారు.ఇళ్ళలోకి మోకాలు లోతు నీళ్ళు రావడంతో తమకున్నవన్నీ వదిలేసి ప్రాణాలను అరచేతిలో పెట్టు కుని కట్టుబట్టలతో నిలిచారు. సర్వస్వం కోల్పోయారు ఇళ్ళల్లో వస్తువులు కూడా వరద తాకిడికి పాడైపోయాయి. రెండు, మూడు రోజుల పాటు నీళ్ళలోనే ఉండిపోయారు. కరెంటు లేదు. ఆహారం లేదు. నిద్ర లేదు. పిల్లలు, పెద్దలు, వృద్ధులు అంతా హాహాకారాలు చేశారు.అయితే ఈ విపత్కర పరిస్థితుల్లో మా కుమ్మర శాలివాహన కులస్తులు అందరికంటే అధికంగా నష్టపోయారు. వారు ఎంతో శ్రమకోర్చి సమకూర్చుకున్న మట్టి, కుండలు కాల్చే ఆమాలు ఈవరదల్లో పూర్తిగా కొట్టుకుపోయినవి. తిరిగి జీవనం సాగించడానికి వారి వద్ద ప్రస్తుత పరిస్థితుల్లో ఏమీ లేదు. వారి జీవితాలు మళ్ళీ మొదటికి వచ్చాయి. అందుకు వారు చేయాల్సిన శ్రమతో పాటు ఆర్థిక అవసరం కూడా అధికంగానే ఉంటుంది. ఈ విపత్కర పరిస్థితుల్లో మా కుమ్మర శాలివాహన కులస్తులు అందరికంటే అధికంగా నష్టపోయారు. ప్రభుత్వం తరపున కుమ్మర శాలివాహన కుటుంబాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని తప్పకుండా ఆర్థిక చేయూత అందిస్తారని ఆశిస్తున్నామన్నారు.

ఆకాశవాణి కేంద్రం భగవద్గీత పారాయణం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ఆకాశవాణి విజయవాడ కేంద్రం భగవద్గీత పారాయణ ప్రసారం శనివారం నుంచి ప్రారంభించినట్లు కార్యక్రమ విభాగాధిపతి బి వేంకటేశ్వర్లు తెలిపారు. సమాజం సన్మార్గంలో నడిచేందుకు భగవద్గీత వంటి ఆధ్యాత్మిక గ్రంథాలు ఎంతగానో దోహదపడతాయనే నేపథ్యంలో 700 రోజులు పాటు 700 శ్లోకాలతో జరిగే ఈ ప్రసారం ప్రతిరోజు ఉదయం 7.15 నుంచి 7. 20 వరకు నిరాటంకంగా జరుగుతుందని తెలిపారు. భగవద్గీత గానం, వ్యాఖ్యానం ఆకాశవాణి నిలయ విద్వాంసులు మల్లాది శ్రీరామ్ ప్రసాద్ చేశారని, ఈ కార్యక్రమానికి ప్రసారణాధికారిగా చుండూరు మాణిక్యరావు వ్యవహరిస్తున్నారని తెలిపారు.

తిను బండారాలు పంపిణీ

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో దళిత బహుజన ఫ్రంట్ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్యరావు ఆధ్వర్యంలో విజయవాడ లోని వరద పీడిత ప్రాంతాలైన సింగ్‌నగర్,కండ్రిక,పాయకపురం, రాజీవ్ నగర్ లో పెద్ద ఎత్తున వరద బాధితులకు మంచినీళ్ళ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్స్, ఫ్రూట్స్,ఇతర తిను బండారాలు వర్షంలో, వరదలో సైతం లెక్క చేయకుండా గత 4 రోజుల నుండి పంపిణీ చేయటం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి వరద బాధితులను ఆదుకునేందుకు వారం రోజులుగా చేస్తున్న కృషిని స్ఫూర్తిగా తీసుకొని దళిత బహుజన ఫ్రంట్ బృందాలు గ్రామ పునర్ నిర్మాణ సంస్థ (వి.ఆర్.ఓ)లి సహకారంతో వరద పీడిత ప్రాంతాల్లో ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా రాష్ట్ర ప్రజలు తమ వంతుగా వరద బాధితులను ఆదుకోవడానికి కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ప్రస్తుత పరిస్థితులలో రాష్ట్రాన్ని ఆదుకోగల నేత సిఎం చంద్రబాబు మాత్రమేనని అన్నారు. సైకో జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను ధారుణంగా మోసాగించాడని ఆరోపించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోసనం రాము, మేళం చిన్న,డిబిఎఫ్ బృందం ముక్కు మహేష్, ఎన్.నరేష్, ఊసల బాలయేసు ,గుమ్మడి అగస్టిన్ బాబు,లయోలా కాలేజ్ ప్రతినిధి మారుతి, విజయవాడ రూరల్ రెవిన్యూ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వరద ప్రవాహన్ని పరిశీలన



విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకు పెనుగంచిప్రోలు మున్నేరు కు వరద ప్రవాహం భారీగా వస్తుంది. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహం ను పరిశీలిస్తున్న వి ఆర్ వో చైతన్య రెవెన్యూ సిబ్బంది, వరద ముంపు ప్రాంతాలను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

పాముకాటుకు బుద్ధిజం విద్యార్థి మృతి

విశాలాంధ్ర-పెదకాకాని: స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం అర్ధ రాత్రి దాటిన తర్వాత విద్యార్థి మృతి చెందిన సంఘటన వివ రాలు ఇలా ఉన్నాయి. మయ న్మార్‌కు చెందిన కొండన్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎంఏ బుద్ధిజం చదువు తున్నాడు. శనివారం సాయం త్రం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో తన స్నేహితుడితో వచ్చి పుట్లగొడుగులు వేరుకుంటుం డగా పాము కాటుకు గురయ్యాడు. విషయం తెలుసు కున్న సహచర విద్యార్థులు ఎన్నారై హాస్పటల్ తరలిం చారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని నిర్ధారించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ టీపీ నారాయణస్వామి తెలిపారు.

నిత్యావసర సరకులు పంపిణీ

విశాలాంధ్ర-పెదకాకాని : విజయవాడలో వచ్చిన వరదల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్న దృష్ట్యా స్పందించిన కల్వరి టెంపుల్ యాజమాన్యం బాధితులను ఆదుకోవాలని వారికి పది రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు గత వారం రోజులుగా అందిస్తున్నామని కల్వరి టెంపుల్ నిర్వాహకులు డాక్టర్ పి.సతీష్ కుమార్, బ్రదర్ సురేష్ తెలిపారు. ఆదివారం వెయ్యి మందికి నిత్యావసర సరుకులను మండల పరిధి లోని కల్వరి టెంపుల్ నుంచి పంపించడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గతంలో కరోనా సమయంలో అలాగే కర్నూల్ వరదలు వచ్చినప్పుడు ఈ విధంగానే బాధితులకు కల్వర్ టెంపుల్ తరుపున సహాయం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు విల్సన్, అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

బైకులు ఢీ.. ఒకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-తాడికొండ : ఎదురెదురుగా వస్తున్న బైకులు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై ఎం.జోజి వివరాల ప్రకారం పెదకూరపాడు మండలం బుసాపురం గ్రామానికి చెందిన పాడిబండ్ల రమేష్(40) తన భార్య క్రీస్తు రాణి, కుమారునితో కలిసి గుంటూరు నుంచి ద్విచక్రవాహనాలపై అమరావతి వైపు వెలుతున్నారు. అమరావతి వైపు నుంచి వేగంగా వస్తున్న మరో బైక్ రమేష్ బైకును బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో రమేష్ అతని భార్య క్రీస్తు రాణికి తీవ్ర గాయాల య్యాయి. 108 ద్వారా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్రీస్తు రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై ఆదివారం తెలిపారు.

సంపూర్ణ అక్షరాస్యతోనే అభివృద్ధి

విశాలాంధ్ర-పెద నందిపాడు : సంపూర్ణ అక్షరా స్యత ద్వారానే అభి వృద్ధి సాధ్యమని, సంపూర్ణ అక్షరాస్యతను సాధించుటకు ప్రతిఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు అన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా ఆదివారం శాఖ గ్రంథాల యంలో నిర్వహించిన అక్షరాస్యత దినోత్సవం కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోహనరావు మాట్లాడుతూ అక్షరాస్యత సాధనలో ముందున్న అనేక దేశాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనకు ప్రభుత్వంతో పాటు, ఎన్జీవోలు, మేధావులు, ప్రజలందరూ తమ వంతు పాత్రను నిర్వహించాలని, అప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు పి.సుభాషిని, విశ్రాంత ఉపాధ్యాయులు గారపాటి రమేష్, జి.రామస్వామి, డి.దాసు, బాలస్వామి, అంకమ్మ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

నొప్పుల నివారణకు 'ఫిజియోథెరపీ' కీలకం

ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మల్లెల దిలీప్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైద్య రంగంలో చికిత్స అనం తరం రోగుల పూర్తి స్వస్థతలో ఫిజియోథెరపీకి ప్రత్యేక స్థానం ఉంటుందని, ఈ విద్య అభ్యసించే విద్యార్థులు ప్రత్యేక శిక్షణ ద్వారా నైపు ణ్యతలు సంపాదించుకోవాలని ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మల్లెల దిలీప్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ కాలనీ హారిక కాలేజ్ ఆఫ్ ఫిజి యోథెరపీలో 'ప్రపంచ ఫిజియోథెరపీ డే' ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేశారు. అనంతరం కళాశాల చైర్ పర్సన్ మహీనా షేక్, ప్రిన్సిపాల్ సుభాని షేక్ మాట్లాడుతూ ఫిజియోథెర పీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు ఇచ్చిందన్నారు. ఫిజియోథెరపీ విద్యకు మంచి ఆదరణ రావటంతో విద్యార్థులు అంకితభావం..ఆసక్తితో ఫిజియోథెరపీ లో వస్తున్న కొత్త విషయాలను నేర్చుకొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బీవీ హరికృష్ణ, ఫిజియోథెరపీ అధ్యా పకులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ ఇమ్రాన్ ఖాన్, డాక్టర్ దయా కర్, డాక్టర్ ఏడుకొండలు, డాక్టర్ మొయిజుద్దీన్, డాక్టర్ శిరీష, డాక్టర్ మృదుల, డాక్టర్ సైదాబీ, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

వరద సహాయక సర్వేలో విజ్ఞాన్ విద్యార్థులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్ యూనివర్సిటీ, విజ్ఞాన్ లారాకి చెందిన 300కి పైగా విద్యార్థులు విజయ వాడ నగరంలోని 18 వార్డులలో అందుతున్న సహాయక చర్యల సర్వేలో పాల్గొన్నారని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడ నగరం లోని కొన్ని ప్రాంతాలు వరద ముంపుకు గురైన విషయం అందరికీ తెలిసిందే. ఈ ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అందించిన సహాయక కార్యక్రమాలు, వివిధ రకాల సేవా కార్యక్రమాలు సరిగ్గా అందాయా లేదా అనే సర్వేలో తమ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు పాల్గొన్నా రని వెల్లడించారు. సరైన సమయంలో ఆహారం అందు తుందా లేదా? ప్రభుత్వం అందించిన రేషన్ వారికి చేరిందా లేదా? వారికి అందుతున్న సహాయక చర్యలు బాగున్నాయా లేదా? వారు నివసిస్తున్న ప్రాంతాల్లో శానిటేషన్ జరిగిందా లేదా? వారి ఇళ్లకు విద్యుత్ సరఫరా, మంచినీటి సరఫరా జరుగుతుందా లేదా? ముఖ్యమంత్రి, ఇతర ప్రభుత్వ అధి కారుల పనితీరుపై మీరు సంతృప్తిగా ఉన్నారా లేదా అనే అంశాలపై ఎప్పటిక ప్పుడు ప్రజల నుంచి డేటా సేకరించి ప్రభుత్వం అందిం చిన గూగుల్ లింక్‌లో తమ విద్యార్థులు అప్‌డేట్ చేస్తు న్నారని అన్నారు. అంతేకా కుండా ఎవరైనా అనారో గ్యంతో ఉన్నారా? తీవ్రమైన జ్వరంతో బాధపడుతు న్నారా లేక దగ్గు, జలుబుతో ఇబ్బందిపడుతున్నారా? వరదల వల్ల సంబంధిత కుటుంబం ఎంత నష్టపోయారు అనే విషయాన్ని కూడా సేకరించి సంబంధిత లింక్‌లో పొందుపరుస్తున్నారని వెల్లడించారు. ఏదైనా ప్రాంతాల్లో సహాయచర్యలు సరిగా జరగకపోయినా వెంటనే తమ విద్యార్థులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నారని చెప్పారు.

టి కేర్‌ను పరిచయం చేసిన టొయోటా కిర్లోస్కర్

విశాలాంధ్ర-గుంటూరు: తమ కస్టమర్లకు సంపూర్ణ యాజమాన్య అనుభవాన్ని అందించడానికి ఉద్దేశించిన వినూత్న కార్యక్రమం టి కేర్ టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) పరిచయం చేసింది. టి కేర్ ఒకే బ్రాండ్ క్రింద, విలువ ఆధారిత ప్రతిపాదనతో అనేక రకాల మద్దతులను అనుసంధానిస్తుంది. కస్టమర్‌తో చేసే ప్రతి సంభాషణ విశ్వసనీయత, నాణ్యత, అసాధారణమైన సంరక్షణ అనే టొయోటా యొక్క ప్రధాన విలువలను ప్రతిబింబిస్తుందని నిర్ధారిస్తుంది. కస్టమర్ సెంట్రిక్ విధానం ద్వారా నడిచే టి కేర్, కస్టమర్ ఆనందాన్ని మెరుగుపరచడానికి, దీర్ఘకాలిక సంబంధాలను పెంపొందించడానికి కంపెనీ అంకితభావాన్ని ప్రదర్శిస్తూ సమగ్రమైన సేవలను అందిస్తుంది. ప్రీసేల్స్ నుండి ఆఫ్టర్ సేల్స్, పునః కొనుగోళ్ల వరకు ప్రతి దానిని కవర్ చేస్తూ, టి కేర్ ఈ ఆఫర్‌లను ఒక ఏకీకృత బ్రాండ్‌తో అనుసంధానిస్తుంది.

వరద బాధితులకు హెచ్‌సీసీబీ సహాయం

విశాలాంధ్ర-గుంటూరు: ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో సంభవించిన వినాశకరమైన వరదలకు ప్రతిస్పందనగా, హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ (హెచ్‌సిసిబి) బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించడానికి వనరులను సమీకరించింది. వరద సహాయ బాధితులకు తాగునీటిని అందించడానికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌తో కలిసి హెచ్‌సిసిబి పని చేసింది. కమ్యూనిటీ బెటర్‌మెంట్ కోసం కొనసాగుతున్న నిబద్ధతలో భాగంగా, హెచ్‌సిసిబి ఒక్కొక్కటి 1000 మిల్లీ లీటర్లు పరిమాణం కలిగిన 60 వేల కిన్లీ వాటర్ బాటిళ్లను ఏపీ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్‌కు సరఫరా చేసింది.

మేజర్ కెనాల్ వద్ద బారికేడ్లు ఏర్పాటు

విశాలాంధ్ర-దుర్గి : వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా మండల పరిధిలోని అడిగొప్పల వద్ద ఉన్న నాగార్జున సాగర్ కుడి కాల్వ వద్ద ఆదివారం బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి ఆర్ఎండీ హాఫీజుద్దీన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి: సి.ఎస్.ఆర్. కళ్యాణమండపం రోడ్డు లోని అమరావతి ఐ కాన్ సమీపంలో ఉన్న శ్రీశ్రేయా ఎంక్లేవ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం తాడేప ల్లిలో వరద ముంపుకు గురైన మహానాడులో 200 మంది వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ చేశారు. విజయవాడ కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి పాల్గొని దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రేయా ఎంక్లేవ్ అసోసియేషన్ వారు పాల్గొన్నారు.

బాధితులకు సరకులు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : ఐటీ ఎలక్ట్రానిక్స్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో మహానాడు కట్ట లీలా సుందరయ్య భవన్ సమీపాన ఉంటున్న సుమారు 30 కుటుంబాలకి ప్రభుత్వ అధికారులతో కలిసి ఆదివారం సాయంత్రం టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, నిత్యవసర సరుకులు అందచేశారు. వరదల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్న తాము టీడీపీ ఆఫీస్‌కి ఫోన్ చేసిన ఒక గంటలోనే మా కష్టాన్ని తీర్చిన నారా లోకేష్‌కి ఎప్పటికీ రుణపడి ఉంటామని బాధిత కుటుంబాలు తెలిపారు.

కలెక్టర్, ఎస్పీ గ్రీవెన్స్ రద్దు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లాలో భారీ వర్షాల కారణంగా ఈ నెల 9వ తేదీ జిల్లాలో నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమం రద్దు పరిచినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌లు వేరువేరు ప్రకటనలలో తెలియజేశారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

బాధిత కుటుంబానికి సహాయం

విశాలాంధ్ర-దాచేపల్లి: మొబైల్ దుకాణంలో పని చేస్తున్న శ్రీనగర్ కు చెందిన కాశిబోయిన నరేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దాంతో ఆ బాధిత కుటుంబానికి యజమానులంతా కలిసి ఆదివారం రూ.50వేల నగదు అందజేశారు.

వైభవంగా 'పాన్ ఇండియా ఐకానిక్ టీచర్స్ అవార్డ్స్-2024'

ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ షమ సుల్తానా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అంతర్జాతీయ ఉపా ధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గోరంట్లలో ఉన్న కెనడీ నెక్స్‌జెన్ స్కూలు నందు 'పాన్ ఇండియా ఐకానిక్ టీచర్ అవార్డ్స్-2024' కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. హోప్‌విన్ హాస్పిటల్స్ చైర్మన్, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ షమ సుల్తానా ముఖ్య అతిథిగా పాల్గొని అవార్డు గ్రహీతలకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు రామనాథం అనిల్ కుమార్, హైకోర్టు లాయర్ డాక్టర్ కన్న రజిని, బి.పార్వతి నాయుడు, కన్న స్కూల్ అధినేత కన్న మాస్టర్, డైరెక్టర్ అనిల్, మానసిక వికాస నిపుణులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు, ఇండో అమెరికన్ డాక్టర్ చాగంటి సుబ్బారావు, పాటిబండ్ల విష్ణువర్ధన్, ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సరకులు పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు కిష్కిందపాలెం, చింతల్లంక, గుంటూరు లంక, చింతగూడెం వరద బాధితులకు నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు. స్థానిక సంతోష్‌నగర్‌లోని సంస్థ కార్యాలయం నుంచి ఏర్పాటు చేసిన రెండు వాహనాలను స్థానిక డివిజన్ టీడీపీ అధ్య క్షుడు తెల్లగొర్ల అప్పారావు జెండా ఊపి ప్రారంభించారు. కార్డ్స్ సంస్థ పలు ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్డ్స్ చైర్మన్ డా.ఫ్రాంక్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు డైరెక్టర్ కె.మేరీ. కళాశాల కరస్పండెంట్ యం.సత్య వాణి, డిప్యూటీ డైరెక్టర్స్ టి.అమర్ నాథ్, కె.పుష్పలత, ఆర్.అనిత, ఎం.నాగేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు దేవిడ్ రాజు విద్యార్థులు బాధితులకు సహాయ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి: హరి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాష్ట్రం ప్రకృతి వైపరీత్యాల నుండి త్వరగా కోలుకునేలా చూడాలని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకచవితి సందర్భంగా శ్రీనివాసరావుతోటలోని శ్రీ బాల గణేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న అష్టమ గణపతి మహోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు చేపట్టే ప్రతీ పని ఎలాంటి ఆటంకాలు కలగకుండా విజయవంతం అయ్యేలా చూడాలని ప్రార్థించారు. కార్యక్రమంలో నరేంద్ర, కసుకుర్తి అరుణ, పింకీ, దన్నాల శ్రీను ఉత్సవ కమిటీ సభ్యులు సాయి, బాషా, కామేష్, బబ్బు, సలాం, అభినయ్, రఘు, చంటి, వడ్డే సుబ్బారావు, మస్తాన్, బాలు, ప్రసాద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమానికి సరకులు పంపిణీ

విశాలాంధ్ర-దాచేపల్లి: కేసానపల్లి లోని శ్రీ భగవాన్ కాశీనాయన ఆశ్రమానికి ఆదివారం దాతలు నిత్యావసర సరుకుల ను అందజేశారు. అనిశెట్టి జస్వంత్ పుట్టినరోజు సందర్భంగా ఆయన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బియ్యం బస్తాలు (బ్యాగులు) ఇచ్చారు. అదేవిధంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకుడు మార్కాపురం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ సైకిల్ యాత్రకు స్వాగతం పలికిన గ్రామస్తులు

విశాలాంధ్ర - కారంపూడి : ఇండియన్ ఆర్మీ నిర్వహిస్తున్న లడఖ్ నుండి అండమాన్ నికోబార్ ఇందిరా పాయింట్ వరకు నిర్వహించిన సైకిల్ ర్యాలీ ఆదివారం మాచర్ల నుండి కారంపూడి గ్రామానికి చేరుకున్నది. పట్టణానికి చేరుకున్న ఆర్మీ జవాన్లను మోదీన్సా ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, యువకులు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా పరిషత్ స్కూల్లో విద్యార్థులకు ఇండియన్ ఆర్మీ గురించి వివరించారు. భారత దేశం గొప్పతనాన్ని వివరించారు. ఇటీవల మరణించిన పట్టణానికి చెందిన మాజీ జవాను నాగేటి లక్ష్మీనారాయణ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కారంపూడికి విచ్చేసిన సైనికు లందరికీ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి నాయకులు, గ్రామ పెద్దలు ఆర్మీ వారికి పూలదండలతో సత్కరించారు. వారికి భోజనాలను ఏర్పాటు చేసి వచ్చిన పిల్లలందరికీ బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. కారంపూడి నుండి బయలుదేరిన ఆర్మీ సైకిల్ యాత్ర వినుకొండకు బయలుదేరి వెళ్లింది.

ఎమ్మెల్యే సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-మాచర్ల: ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకున్న వారే నిజమైన నాయ కుడని అలాంటి

వారిలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఒకరిని ఆ పార్టీ సీనియర్ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి అన్నారు. మాచర్ల ఆర్యవైశ్యుల సంఘం నాయకుల సహకారంతో ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో విజయవాడలో ముంపుకు గురైన 46వ డివిజన్ చిట్టినగర్ వాసులకు ఆదివారం పంపిణీ చేసినట్టు ఆయన పేర్కొన్నారు. అక్కిరెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబును ఆదర్శంగా తీసుకొని బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో వరద బాధితుల కోసం అహర్నిశలు పనిచేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

అవార్డు గ్రహీతకు సత్కారం

విశాలాంధ్ర-దాచేపల్లి: ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న తెలుగు ఉపాధ్యా యులు కోసూరి రవికు

మార్కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో లయన్స్ గుంటూరు జయహో నిర్వాహకులు ఈ అవార్డును తాజాగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆదివారం గుంటూరు లోని కేవస్టార్ నర్సింగ్ కళాశాల ఆడిటోరియంలో ఏర్పా టు చేసిన సభలో ఆయనకు అవార్డును అందజేశారు. 30 ఏళ్లుగా కవిగా ను, రచయితగా రాణిస్తూ రాష్ట్ర స్థాయిలో ఎన్నో అవార్డులు అందుకున్నారు. ఆయనను జయహో అధ్యక్షుడు ముట్లూరి వెంకయ్య, రాష్ట్ర రెసిడె న్షియల్ పాఠశాలల అదనపు డైరెక్టర్ రాసంశెట్టి నరసిం హారావు ఘనంగా సన్మానించి అవార్డు అందజేశారు.

సాగర్ 24 క్రస్ట్ గేట్ల ద్వారా నీరు విడుదల

విశాలాంధ్ర-విజయపురిసౌత్: ఎగువన వర్షాలు కురుస్తుండడంతో సాగర్ రిజర్వాయర్ కు వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో ప్రాజెక్ట్ అధికారులు ఆదివారం 20 క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేర, మరో 4 గేట్లను పది అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు గాక ఆదివారం నీటిమట్టం 588.70 అడు గుల వద్ద ఉంది. అది 308.1702 టీఎంసీలకు సమానం. నీటిని చూసేందుకు వస్తున్న పర్యాటకులతో సందడిగా మారింది.

అబద్ధాలతో పార్టీని కాపాడాలని జగన్ పాట్లు: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: అబద్ధాల పునాదులపై పుట్టిన వైసీపీని అవే అబద్ధాలతో కాపాడుకోవాలని మాజీ సీఎం జగన్ పాట్లు పడుతున్నారని టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఎద్దేవా చేశారు. వరదల్లో నష్టపోయిన బాధితులకు ఆహార పొట్లం గానీ, నీళ్ల సీసా గానీ అందించకుండా బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చుని బురదరాజకీయం చేస్తున్నారని దుయ్య బట్టారు. జగన్ ఇదే కొనసాగిస్తే అతడి మెదడులో పేరుకు పోయిన బురద తొలగించడానికి ఒక ఫైర్ ఇంజిన్‌ను బెంగ ళూరుకు పంపించాలని ముఖ్యమంత్రిని కోరాల్సి వస్తుంద న్నారు. విజయవాడ వరద సహాయ చర్యలకు సంబంధించి ప్రభుత్వం ఉందా అంటూ జగన్ ఎక్స్‌లో పోస్ట్ చేసిన వ్యాఖ్యలపై ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఎమ్మెల్యే జీవీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసలే సైకో అయిన జగన్ ఓటమి నైరాశ్యంలో మరింత ఉన్మాదం పట్టి రాష్ట్రం పాలిట ప్రకృతివైపరీత్యాలను మించిన విపత్తుగా పరిణమించాడని ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడను వరదలు ముంచెత్తిన తొలిరోజు నుంచి జగన్ ఇదే తీరుగా ప్రవర్తిస్తున్నాడన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు ప్రతిక్షణం ప్రజ ల్ని వరదకష్టం నుంచి ఎలా బయటపడేయా లని ఆలోచిస్తుంటే జగన్ ఎలా చిచ్చురేపాలని కుట్రలు చేస్తున్నాడన్నారు. కోర్టు అనుమతించి పాస్‌పోర్ట్ వచ్చి ఉంటే లండన్ విహార యాత్రలకు వెళ్లిపోవాలనుకున్న వ్యక్తి, అది వీలుకాక రాజ కీయ విమర్శలతో పొద్దుపుచ్చుతుండడాన్ని ప్రజలూ గమని స్తున్నారు. ఇప్పుడు వరద బాధితులకు కావాల్సింది మానవ తాసాయం తప్ప సాక్షిలో తప్పుడు కథనాలు, సోషల్ మీడి యాలో వెర్రి పోస్టులు, ప్రభుత్వానికి సవాళ్లు కాదని జగన్ గమని స్తే మంచిదన్నారు. ఆఖరి బాధితుడికీ సాయం అందుతుందని మొదటిరోజే సీఎం చంద్ర బాబు హామీ ఇచ్చారని, వారం రోజులుగా అదే చేసి చూపిస్తున్నామ న్నారు. సీఎం సహా రాష్ట్ర ప్రభుత్వం మొత్తం విజయవాడ వీధుల్లోనే ప్రజలకు అందుబాటులో ఉండన్నారు. బుడమేరు వాగుకు పడిన 3గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చి నగరాన్ని ముంపు నుంచి బయటపడేస్తుంటే అభినందిం చాల్సి పోయింది విమర్శలు చేయడం బాధాకరం, బాధ్యతారాహిత్యమన్నారు. బాధితులు అందరికీ వీధుల్లో వారి చెంతకే ఉచితంగా నిత్యావసరాలు, పాలు, చౌకధరలపై టన్నులకొద్దీ కూరగాయలు అందిస్తున్నాం అని, అది కూడా జగన్‌కు కనిపించకపోతే ఏం చేయగలమని వాపోయారు. ఇప్పటికైనా ప్రజలరు సాయం అందుతుందో లేదో జగన్ విజయవాడ వీధుల్లో నుంచి మాట్లాడితే బాపుంటుందని హితవు పలికారు.

ముహమ్మద్ ప్రవక్త బోధనలు శిరోధార్యం ..

విశాలాంధ్ర-వినుకొండ: ముస్లిం చైతన్య పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఏనుగుపాలెం రోడ్డులో ఉన్న సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ పార్టీ ఆఫీస్‌లో మహమ్మద్ ప్రవక్త సీరతున్ నబీ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ముందుగా ముస్లిం చైతన్య పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ బాజిద్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త అనేక మంచి విషయాలు చెప్పిన వాటిని గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమం కొనసాగించారు. మక్కా నుండి ప్రారంభం అయినా ఇస్లాం ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందని, మహమ్మద్ ప్రవక్త బోధనలను ఆచరిస్తున్నారని తెలిపారు, వారు చెప్పిన వాటిల్లో కొన్ని ఇతరుల ధన, మాన, ప్రాణాలను హరించే హక్కు ఎవరికీ లేదని, ఒకరి ప్రాణాలు తీస్తే సమస్త మానవుల ప్రాణాలు తీసినట్లే అని, అదే ఒక ప్రాణం నిలబెడితే సమస్త మానవుల ప్రాణాలు కాపాడినట్లేనని మహమ్మద్ ప్రవక్త చెప్పిన సూచనలను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ప్రధానంగా హింసను ప్రేరేపించే మద్యం,జూదం, వ్యభిచారం, వడ్డీ వసూలు, ఇలా అనేక విషయాలపై యువత చెడు మార్గం వైపు వెళుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు వంటి చెడు వ్యసనాలపై, ఇస్లాం మతంపై ఇతరులకు చెడు అభిప్రాయం కలిగే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన చెప్పిన వాటిల్లో పాటించని వారు నిజమైన దైవ విశ్వాసి కాజాలరని తెలియజేశారు. రానున్న రోజుల్లో మహమ్మద్ ప్రవక్త ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని, ఆయన గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. అనంతరం సీపీఐ ఎమ్ఎల్ నాయకుడు ఫిరోజ్ మాట్లాడుతు నేటి యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా ముస్లిం సమాజంలో ఉన్న ఆధ్యాత్మిక వేత్తలు ఉన్నత విద్యావంతులు ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దరియావలి, మునగపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుని మృతి

విశాలాంధ్ర-శావల్యాపురం: విద్యుత్‌ఘాతానికి గురై యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని పొట్లూరు ఎస్సీ కాలనీలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థాని కులు, ఎస్ఐ లేళ్ల లోకేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన పోపూరి దయాకరన్ (22) విద్యుత్ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. వినాయక చవితి పండగను పురస్కరించుకొని గ్రామంలోని నీలంపాటి అమ్మవారి గుడికి విద్యుత్ లైట్లు వేస్తున్న క్రమంలో గుడిపై ఉన్న మెయిన్ తీగలను చూడకుండా పైకి లేవడంతో వైర్లు తగిలి గుడిపై నుండి కింద పడిపోయాడు. స్థానికులు గమనించి వినుకొండ ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతిచెందాడని తెలిపారు. ఎస్ఐ మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి శవ పంచనామా నిర్వహించి బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు ఎస్సై తెలిపారు.

వరద బాధితులకు నిత్యావసర సరకులు తరలింపు

విశాలాంధ్ర-మాచర్ల: పట్టణ ఆర్య వైశ్య సంఘం నాయకుల సహకారంతో విజ యవాడ వరద బాధితులకు ఎమ్మెల్యే

జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిత్యావసర సరుకులను తరలించినట్టు మున్సిపల్ చైర్మన్ పోలూరు నరసింహారావు తెలిపారు. చైర్మన్ నరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో పాటు మానవత దృక్పథంతో వరద బాధితులను ఆదుకునేందుకు అన్ని సంఘాలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ క్రమంలోనే పట్టణ ఆర్య వైశ్యుల సంఘం ఆధ్వర్యంలో సుమారు రు.10 లక్షల విలువైన కందిపప్పు, పామాయిల్, మినప గుండ్లు, ఇడ్లీ రవ్వ, ఉప్మా రవ్వ వంటి నిత్యావసర సరుకులను తరలిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సూరి ఎలమంద, పోలా సత్యనారాయణ,బి రామకృష్ణ ఆంజనేయులు,మారం ప్రసాద్, కజ్జం సైదయ్య, గుండా ప్రసాద్, విడాల చెన్నకేశవరావు, బచ్చు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నోముల కోటేశ్వరరావుకు 'ఇండియన్ ఐకానిక్ టీచర్ అవార్డు'

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఉత్తమ విద్యా బోధనతో అత్యుత్తమ భావితరాన్ని రూపు దిద్దే ఉపాధ్యాయులకు జాతీయ స్థాయిలో ఇచ్చే ఇండియన్ ఐకానిక్ టీచర్ అవార్డుకు పెదకూరపాడు విజయ విద్యా విహార్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నోముల కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. గుంటూరులో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో లండన్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ మురుగుడు శ్రీహరి, కన్న మాస్టర్ చేతుల మీదుగా ఇండియా ఐకానిక్ టీచర్ అవార్డు పొందారు. ఆయనకు అభినందన ప్రైవేట్ లిమిటెడ్ ఎండి కొమ్మలపాటి శ్రీధర్, డైరెక్టర్ సాయి సుధాకర్, పాఠశాల సెక్రటరీ కొమ్మాలపాటి శ్రీకాంత్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

బాధితురాలికి వారధి ఫౌండేషన్ తోడ్పాటు

విశాలాంధ్ర-దాచేపల్లి: వారధి ఫౌండేషన్ అధ్య క్షుడు, స్థానిక ఎస్సీ కాల నీలో ప్రాథమిక పాఠశాల

ఉపాధ్యాయులు తగరం ఆనంద్ కుమార్ ఆదివారం ఓ బాధిత కుటుంబానికి తోడ్పాటు అందించారు. తెలంగాణ రాష్ట్రం లోని వెంకటాద్రిపాలెంకు చెందిన షేక్ సలీ మాకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.30 వేల నగదు సాయం చేశారు. యూటీఎఫ్ నాయకులు పట్టెపు నాగేశ్వరరావు, షేక్ మస్తాన్ వలీ పాల్గొన్నారు.

వరద బాధితులకు జనసేన తోడ్పాటు

విశాలాంధ్ర-దాచేపల్లి: రామాపురం లోని వరద ముంపు బాధితులకు ఆదివారం జనసేన శ్రేణులు తోడ్పాటు అందించారు. 25 కిలోల బస్తాలను (బ్యాగులు) ఆరు అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి అంబటి మల్లి, మిర్యాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

లోక్ సత్తా వరద సహాయ నిధికి విరాళాలు ఇవ్వండి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్రంలోని వరద బీభత్స బాధితుల సహాయం కోసం లోక్ సత్తా పార్టీ తరపున ప్రత్యేక అకౌంట్ని ఆ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాదాసు భాను ప్రసాద్ తెలిపారు. తమ ప్రయత్నంలో ప్రముఖులు, ప్రజలు, పారిశ్రామికవేత్తలు కలిసి రావాలని కోరారు.

మహారాజశ్రీ మంగళగిరి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి దివ్యసముఖము నందు

I.A.No.347/2022 in I.P. No.13/2022 మరియు I.P. No.13/2022

పిటీషన్ :

జొన్నలగడ్డ చలపతి రావు మరియు వగైరా, ...పిటిషనర్స్.

Vs

కారంకి వెంకటేశ్వర రావు. ....రెస్పాండెంట్లు.

To

రెంటాల వెంకట చైతన్య శర్మ, S/o. రాంబాబు, Door.No. 1-78/23, బోరుపాలెం పోస్టు, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు IP దాఖలా పిటిషన్‌ను పిటిషనర్లు 1వ రెస్పాండెంటుని ఇన్ సాల్వెంట్ డిక్లేయర్ చేయమని మరియు I.A.No.347/2022రు పిటిషన్‌లో ఇంజక్షన్ ఉత్తర్వులు కోరుచు మీపై & మిగిలిన రెస్పాండెంట్లుపై దాఖలు చేసి ఎన్ని పర్యాయములు మీకు కోర్టు వారి నుండి నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వులమేరకు మీరు ది.10.09.2024 తేదిన ఉ॥గం॥ 10.30ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలసినది అని, లేని యెడల మీ పై ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని తీర్మానింపబడును అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియచేయడం అయినది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 10.09.2024

లంకా శివరామ్ ప్రసాద్, పిటీషనర్స్ తరుపు న్యాయవాది. మంగళగిరి, గుంటూరు జిల్లా. సెల్: 9848269818

IN THE COURT OF THE HON'BLE II ADDL. DIST. JUDGE:: GUNTUR

M.V.O.P.No:135/2023

Between:

Mathangi Sujatha & Others ....Petitioners

And

Sk.Chand Basha and Others .... Respondents

To, R-2: Shaik Rabbani ,S/o. Umran, #26-12-44, 7th Lane, Nehru Nagar, Guntur (Regd. Owner of Lorry Bearing No. AP-07-TH-2187)

పై నెంబరు O.Pలో పిటీషనర్లు యాక్సిడెంట్‌కు నష్టపరిహారము కోరుచూ దాఖలు చేయగా సదరు O.Pలోని 2వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నం దున ఈ వార్తాపత్రిక ద్వారా మీకు తెలియజేయ మని శ్రీ కోర్టువారు ది. 19-09-2024కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉదయం గం.10.30 ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టువారిచే చట్టప్రకారం మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది : 19-09-2024

యస్.కాలేషా

పిటీషనరు తరుపు అడ్వకేట్, గుంటూరు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విజయకుమార్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: వేలూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ దళిత నాయకులు, సామాజిక కార్యకర్త గడ్డం పాల్ విజయ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. తనను పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల పాల్ స్పందిస్తూ ఘన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ లో నిబద్ధత కలిగిన కార్యకర్తగా తనను గుర్తించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

అభ్యుదయ ఉపాధ్యాయ మండలి వార్షికోత్సవం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పట్టణంలోని ఫెన్షనర్స్ హాలులో ఆదివారం అభ్యుదయ ఉపాధ్యాయ మండలి 34వ వార్షికోత్సవం జరిగింది. సభకు మండలి అధ్యక్షులు తంగేళ్ల సుధాకర హరి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఇందులో భాగంగా పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. అలాగే ప్రముఖ సమాజ సేవకులు చుక్క విన్సెంట్ పాల్‌ను సత్కరించారు. 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఉపకార వేతనం, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కోటి సుబ్బారావు, ఉపాధ్యక్షులు కనుమూరి జాషువా, లంక ఆదినారాయణ రెడ్డి బొప్పూడి వెంకటేశ్వర్లు, సుగుందరావు, అబ్బరాజు తిమ్మరుసు, ఎస్.భాస్కరరెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు.

ఏరియా ఆసుపత్రిలో బైకు చోరీలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి: పట్టణంలోని గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్‌లో బైక్ దొంగతనాలు జరుగుతున్నాయి. బైక్ పోయి నాలుగు రోజులైనా పట్టించుకోని యాజమాన్యం. ప్రతినిత్యం రోగులతో రద్దీగా వుండే ఏరియా ఆసుపత్రిలో కేవలం సెక్యూరిటీ లోపం వల్లే ఈ బైక్ దొంగతనాలు జరుగుతున్నాయని బాధితులు వాపోతున్నారు. సిసి కెమెరా ఎదురుగా బైక్ పెట్టినా గాని బైక్ మిస్ అయిందని 3 షిఫ్టుల్లో కూడా సెక్యూరిటీని నియమించాలని, బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏరియా హాస్పిటల్ యాజమాన్యం సెక్యూరిటీపై పూర్తి దృష్టి పెట్టకపోవడం వల్లే తరచూ బైక్ దొంగతనాలు హాస్పిటల్లో జరుగుతున్నాయని బాధితులు వాపోతున్నారు. యాజమాన్యం స్పందించి సెక్యూరిటీని మరింత పెంచవలసిందిగా కోరుతున్నారు.

కూలిన రెండు రేకుల షెడ్లు

విశాలాంధ్ర-దుర్గి : ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో రెండు రేకుల షెడ్లు కూలాయి. పంచాయతీ కార్యదర్శి శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశం జిల్లా, యర్రగొండపాలెం మండలం, బోయపల్లె గ్రామానికి చెందిన 17 మంది వలస కూలీలు ప్రతి పనుల నిమిత్తం పల్నాడు జిల్లా, దుర్గి మండలం, ధర్మవరం గ్రామానికి గత కొద్ది రోజుల క్రితం వచ్చారు. గ్రామానికి చెందిన రైతు కోకా శ్రీనివాసరావు పశువుల కొట్టం రెకుల షెడ్‌లో ఉంటున్నారు. శనివారం వినాయక చవితి పండుగ కావడంతో పనికి వెళ్ళలేదు. ఆకస్మాత్తుగా రేకుల షెడ్డు గోడ కూలుతుండటంతో బయటికి వస్తుండగా వినుకొండ మార్తమ్మ, కొమ్ము పవన్ కళ్యాణ్‌లు కింద పడటంతో కాళ్లకు స్వల్పంగా గాయపడ్డారు. వారికి గ్రామంలోని గ్రంథాలయంలో అవాసం కల్పించారు. రెవిన్యూ అధికారులకు సమాచారం అందించామని, అధికారులు వచ్చే వరకు కూలీలకు భోజనాలు ఏర్పాటు చేయాలని రైతుకు సూచించడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. అదే గ్రామంలో సిద్దెల మరియదాసు రేకుల షెడ్డు ఆదివారం కూలింది. ఎటువంటి అస్తి నష్టం గాని ప్రాణనష్టం గాని జరగలేదు. సర్పంచి జానికి రామ్, మాజీ సర్పంచి కొత్త వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు దిగుమర్తి సుబ్బారావులు ఘటనా స్థలాన్ని సందర్శించి, సంఘటన జరిగిన తీరును పరిశీలించారు.

గరికపాటి రాజారావు వర్ధంతి

విశాలాంధ్ర-పొన్నూరు : కళా తపస్వి డాక్టర్ గరికపాటి రాజారావు 61వ వర్ధంతి కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయం ప్రాంగణంలో జరిగింది. ప్రజానాట్యమండలి వ్యవస్థాపకుడు, రచయిత, నటుడు, దర్శకుడు డాక్టర్ గరికపాటి రాజారావు చేసిన సేవ మరువరానిదని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటీ రామారావు అన్నారు. డాక్టర్ గరికపాటి రాజారావు వర్ధంతి సభకు పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు జంపని గోవింద రాజు అధ్యక్షత వహించగా ఆరేటీ రామారావు మాట్లాడుతూ కళ కళ కోసం కాదు, కళ ప్రజల కోసమని, కళ జనజీవన స్రవంతిలో భాగమని ఆయన పేర్కొన్నారు. సామాజిక అవసరాల నుంచి కళ ఉద్భవిస్తుందని, అవసరాలు తీర్చలేని కళ మృతప్రాయమని అన్నారు. సీనియర్ కమ్యూనిస్టు నాయకులు హిరేన్ ముఖర్జీ కళలపై చేసిన ఉపన్యాసం డాక్టర్ గరికపాటి రాజారావును వెంటాడిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో సుంకర వాసిరెడ్డి వ్రాసిన ముందడుగు(1946) తరువాత మాభూమి(1947) ప్రజల్లో విశేషమైన పోరాట పటిమను ఉసిగొల్పాయని ఆయన అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం సాగిన మహత్తర సాయుధ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమే 'మాభూమి' నాటక ఇతివృత్తమన్నారు. అందుకే 200 దళాలతో మా భూమి నాటకం ఆంధ్ర రాష్ట్రం అంతటా వెయ్యికి పైగా ప్రదర్శనలు ఇచ్చారన్నారు. తరువాత ప్రజానాట్యమండలిపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించినదని అన్నారు. ప్రజా నాట్యమండలి గాయకుడు గంటా రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ డాక్టర్ గరికపాటి రాజారావు వైద్య వృత్తిలో ప్రజలకు సేవ చేస్తూనే కళల ద్వారా ప్రజలను చైతన్యం చేయటమే లక్ష్యంగా పనిచేశారని అన్నారు. నాటకంలో స్త్రీ పాత్రలను స్త్రీలే వేయాలని, ప్రజానాట్యమండలి కళాకారుల వారి భార్యలచే ఆయా పాత్రలు వేయించి చరిత్ర సృష్టించారని అన్నారు. తన నటనా ఖార్ఖానా నుంచి జమున, వాణిశ్రీ, జి.వరలక్ష్మి, గుమ్మడి, మిక్కిలినేని, అల్లు రామలింగయ్య, కాకర్ల, చదలవాడ లాంటి ఎందరో కళాకారులను తయారుచేశారని అన్నారు. గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్, గాయకులు గుంపుల చిట్టిబాబు, మురళీ, రాజబాబు, రాజేంద్ర, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

నడుం నొప్పికి ఫిజియోథెరపీ చక్కటి పరిష్కారం

డాక్టర్ అనిల్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నడుం నొప్పికి అనీస్ ఫిజియోథెరపీ క్లినిక్ నందు అధునాతన వైద్యం అందుబాటులో ఉందని ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ అనిల్ విజయ్ కుమార్ తెలిపారు. 'ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం' సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీపురం 3వ లైన్ నందు గల అనీస్ ఫిజియోథెరపీ, వెల్‌నెస్ క్లినిక్ నందు ఉచిత ఫిజియోథెరపీ మెడికల్ క్యాంపు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను డాక్టర్ అనిల్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నడుం నొప్పితో ఇబ్బంది పడుతున్న అనేక మంది రోగులకు డాక్టర్ అనిల్ కుమార్ ఉచితంగా వైద్య సేవలు చేశారు. అనీస్ ఫిజియోథెరపీ క్లినిక్‌లో పలు అధునాతనమైన పద్ధతిలో వైద్యం అందరికీ అందుబాటులో ఉందన్నారు. ఎంతో మంది జీవన విధానాలలో.. పనులతో ఉన్న ఒత్తిడి వలన ఊబకాయంతో బాధపడుతూ.. దాని వలన తీవ్ర నడుం నొప్పితో బాధపడుతున్నారని, అటువంటి వారికి ఫిజియోథెరపీ ఒక చక్కటి పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు. ఎముకలు, నరములు, క్యాన్సర్‌కు సంబంధించిన పలు దీర్ఘకాలిక వ్యాధులకు ఫిజియోథెరపీలో మంచి వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, ప్రెసిడెంట్ కొమ్మాలపాటి శ్రీనివాసరావు, డైరెక్టర్లు ఉప్పల సాంబశివరావు, ఎన్.సాంబశివరావు, పావులూరి సామ్రాజ్యం, కిషోర్, మేనేజర్ సాయి, క్లినిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జ్యువెలరీ షాపు చోరీ కేసులో దొంగల అరెస్ట్

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలో సంచలనం సృష్టించిన జ్యువెలరీ షాపు చోరీ కేసులో దొంగతనానికి పాల్పడిన మహారాష్ట్ర, రాజస్థాన్‌కు చెందిన దొంగల ముఠాలో ఐదుగురిని పొన్నూరు అర్బన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకొని శనివారం అరెస్టు చేశారు. అతి తక్కువ సమయంలోనే దొంగలను పట్టుకోవడంతో పాటు రూ.21 లక్షల విలువ గలిగిన 24 కిలోల వెండి వస్తువులు చోరీ సొత్తును వారి వద్ద నుంచి రికవరీ చేశారు. తెనాలి డీఎస్పీ జగన్నాథ రావు నేతృత్వంలో శనివారం వెండి దొంగలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. పోలీసుల కథనం ప్రకారం ఈ నెల 4వ తేదిన లక్ష్మీ ప్రసన్న వెండి షాప్ యజమాని రాత్రి షాపు మూసి ఇంటికి వెళ్ళి, మరుసటి రోజు ఉదయం సుమారు 5 గంటల ప్రాంతంలో తెలిసిన వారు తనకు మీ షాప్‌లో దొంగలు పడినారని అలజడిగా ఉందని ఫోన్‌లో చెప్పగా, అంతట పిర్యాది షాప్ దగ్గరికి వెళ్ళి చూడగా, షట్టర్ తాళాలు పగలగొట్టబడి, షట్టర్ కొద్దిగా తెరిచి ఉండగా, షట్టర్ పైకి ఎత్తి షాపులో చూడగా, షాపులో ఉన్న వెండి వస్తువులు సుమారు 24 కేజీలు, వాటిలో కాళ్ల పట్టీలు, గిన్నెలు, కుంకుమ భరిణిలు, గాజులు, పూజా వస్తువులు వగైరా సుమారు రూ.21 లక్షలు విలువ కలిగిన, వాటిని ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగతనంగా దొంగిలించుకొని పోయినారని షాపు యజమాని సీసీ కెమెరాలో కూడా రికార్డు అయిఉన్నదని ఇచ్చిన పిర్యాది మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గుంటూరు జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు తెనాలి డీఎస్పీ పర్యవేక్షణలో పొన్నూరు టౌన్ సీఐ వారి సిబ్బందితో బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేశారు. ఈ కేసులో పనిచేసిన ఆఫీసర్స్ డీఎస్పీ జగన్నాథ రావు, పొన్నూరు అర్బన్ సీఐ రవికిరణ్, క్రైమ్ పార్టీ సిబ్బందిని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు.

ఘనంగా బాడీ బిల్డింగ్, కెటిల్ బెల్ పోటీలు

ప్రారంభించిన ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, గళ్ళా మాధవి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని ఎన్టీఆర్ స్టేడియం నందు రాష్ట్ర స్థాయి కెటిల్ బెల్, జోనల్ లెవల్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు-2024 ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ పోటీలను ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, గళ్ళా మాధవీ, ప్రముఖ వైద్యులు డాక్టర్ రాఘవ శర్మ, డాక్టర్ తారకనాథ్, జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీమంత్రి ఆలపాటి రాజా అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ శరీర ధారుఢ్యానికి వ్యాయామం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రానున్న మార్చి నాటికి తూర్పు నియోజకవర్గంలో 3 వ్యాయామ శాలలను ఏర్పాటు చేసి నామమాత్రపు ఫీజులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవీ మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ పోటీల్లో పాల్గొనే బాడీ బిల్డర్లకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని చెప్పారు. గుంటూరు జిల్లా ఫిట్నెస్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ సెక్రటరీ నాగ గౌతమ్, కెటిల్ బెల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ జావీద్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌మాత ఆలయంలో భక్తుల ప్రార్థనలు

విశాలాంధ్ర-విజయపురిసౌత్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన సాగరమాత ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ విచారణ గురువు పామిశెట్టి జోసెఫ్ బాల సాగర్ మాట్లాడుతూ సర్వ మానవ పాపాలను తొలగించేందుకు దైవ కుమారుడైన ఏసుక్రీస్తు మానవరూపాన్ని ధరించి సమస్త జీవకోటి ఆచరించాల్సిన విధి,విధానాలను వెలుగులోకి తెచ్చారని వెల్లడించారు. ఏసుక్రీస్తు సూచించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. అనంతరం దివ్యబలి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తేరు ప్రదక్షిణలో భక్తులు భారీగా పాల్గొన్నారు.

కళాత్మక విలువలు వ్యక్తి సొత్తు కాదని నిరూపించిన డాక్టర్ గరికపాటి



విశాలాంధ్ర-తెనాలి : కళాత్మక విలువలు వ్యక్తుల సొత్తు కాదని సమిష్టి వ్యవస్థలోని అవస్థలను సునాయాసంగా మలచబడమే నిజమైన కళ అని నిరూపించిన డాక్టర్ గరికపాటి రాజారావు ప్రజల హృదయాలలో చిరస్మరణీయులని వక్తలు నివాళులర్పించారు. తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ హాలులో అభ్యుదయ కళాసమితి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ గరికపాటి రాజారావు 61వ వర్ధంతి సభ ఆదివారం జరిగింది. సభకు గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించారు. అరసం జిల్లా నాయకులు కనపర్తి బెన్‌హర్ మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ రాజారావు జీవితం ఆధునిక నాటక రంగానికి ఔత్సాహిక నట, దర్శకులకు ఆదర్శనీయమన్నారు. ప్రజా చైతన్యం కోసం నాటక కళారూపాలను విస్తృతంగా ప్రచారం గావించిన వ్యక్తి అన్నారు. ప్రజా నటునిగా, దర్శకునిగా, ప్రయోక్తగా కళ కళ కోసం కాదు ప్రజా కోసం అనే నినాదంతో నాటక, నాటిక, నృత్య, సంగీత గేయ రూపాలను తయారు చేసి వేలాది ప్రదర్శనలిచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి అన్నారు. పినపాటి రవికుమార్, యండ్రపాటి అశోక్‌లు మాట్లాడుతూ మట్టిలో నుంచి మాణిక్యాలను రాబట్టిన ప్రతిభాశాలి డాక్టర్ రాజారావు అన్నారు. నేడు అగ్రశ్రేణిలో ఉన్న నటీనటులను, సంగీత దర్శకులను సినీరంగానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. గాయని వీణ మాట్లాడుతూ జమున, అల్లు రామలింగయ్య, లక్ష్మీ, రాజబాబు లాంటి ఎందరో నటీనటులను తీర్చిదిద్దిన వారు డాక్టర్ రాజారావు అన్నారు. ఆయన స్ఫూర్తితో నేటి తరం దర్శకులు, నటీనటులు ముందుకు సాగాలని అన్నారు. న్యాయవాది జీవన్ నాగేశ్వరరావు, ఎంవీ రఘునాథ రావు, చందుసూరి, విజయసారథి, కాలేషావలి, సుందరరామయ్య, పరుచూరి వెంకటేశ్వరరావు మాట్లాడారు. సభా ప్రారంభంలో రాజారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గాయకులు విప్లవ గేయాలను ఆలపించారు. యండ్రపాటి అశోక్ రామారావు జీవిత విశేషాలను వివరించారు.

విశాలాంధ్ర

సీఎం ఫండ్‌కు రూ.10 లక్షలు విరాళం

విశాలాంధ్ర-పెదకాకాని : గత వారం రోజులుగా అల్పపీడన ప్రభావంతో ఇబ్బందిపడుతున్న వరద బాధితుల సహాయార్థం రూ.10 లక్షలను సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఇచ్చినట్లు సిబార్ దంత వైద్య కళాశాల డీన్ లింగంనేని కృష్ణ ప్రసాద్ తెలిపారు. దీనికి సంబంధించిన చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఆదివారం అందజేశారన్నారు. అదేవిధంగా హారే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్‌కు రూ.50 వేలు, 1000 మంది వరద బాధితులకు లక్ష విలువ చేసే వాటర్ బాటిల్స్, బిస్కెట్స్, కిరాణా ఐటమ్స్, ఒకరోజు పులిహోర, పెరుగన్నం, సాంబార్ అన్నం ప్యాకెట్ల రూపంలో పంపించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీవీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం నిధికి రూ.5లక్షలు అందజేత

విశాలాంధ్ర-దాచేపల్లి: రాష్ట్రంలో వరద ముంపు బాధితులకు దాచేపల్లికి చెందిన పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్నాటి వరలక్ష్మీ అండగా నిలిచారు. ఆదివారం విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆమె కలిసి రూ 5 లక్షల నగదు చెక్కును అందజేశారు. దాంతో ఆమెకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ చెక్కును అందజేసిన వారిలో ఆమె భర్త పాపయ్య తదితరులు ఉన్నారు.

తోట వెంకటేశ్వరరావుకు సీపీఐ నాయకులు నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : నూతక్కి గ్రామంలో ఆదివారం తోట వెంకటేశ్వరరావు మొదటి వర్ధంతి కార్యక్రమానికి హాజరైన సీపీఐ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, జవ్వాది సాంబశివరావు, నూతక్కి గ్రామ కార్యదర్శి షేక్ మదీనా, నూతక్కి శ్రీనివాసరావు, నూతక్కి గ్రామ సీపీఐ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

ఇండియన్ ఆర్మీకి టీడీపీ నాయకుల స్వాగతం

విశాలాంధ్ర-వినుకొండ: టెరిటోరియల్ ఆర్మీ 75 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సైనిక సిబ్బంది దేశవ్యాప్త సైకిల్ ర్యాలీ చేపట్టారు. కాశ్మీర్ లోని సియాచిన్ బేస్ నుంచి మొదలైన ఆర్మీ సైకిల్ యాత్ర ఆదివారం వినుకొండకు చేరుకుంది. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సూచనల మేరకు పట్టణంలోని 32వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, మాజీ ఆర్మీ, టిడిపి నాయకులు వెంకట్రావు, శివశక్తి సిబ్బంది, గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్ ఎండ్లూరి కిషోర్ తదితరులు ఆర్మీ సైకిల్ ర్యాలీ సిబ్బందికి స్వాగతం పలికారు. ఆర్మీ సైకిల్ యాత్ర కాశ్మీర్ నుండి అండమాన్ నికోబార్ లోని ఇందిరా పాయింట్‌కు త్వరలో చేరుకుంటుందని తెలిపారు. దేశ భద్రత రక్షణ ధ్యేయంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇండియన్ ఆర్మీ సైకిల్ యాత్ర చేపట్టిందని తెలిపారు.

ముగిసిన పచ్చల శ్రీనివాసరావు అంత్యక్రియలు

కుటుంబసభ్యులకు అక్కినేని వనజ పరామర్శ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సీపీఐ అభిమాని, కమ్యూనిస్టు కోటయ్య చిన్న కుమారుడు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు బావమరిది పచ్చల శ్రీనివాసరావు అంత్యక్రియలు స్థానిక కొరిటెపాడు శ్మశాన వాటికలో శనివారం ముగిసాయి. తొలుత ఇన్నర్‌రింగ్ రోడ్డులో ఉంచిన ఆయన భౌతికకాయంపై సీపీఐ నాయకులు పార్టీ పతాకాన్ని కప్పి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సీహెచ్ కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఎన్టీయూ రాష్ట్ర నాయకులు జోసెఫ్ సుధీర్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, నాయకులు జీవీ రాజు, ఖమ్మం జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర కమిటీ సిద్దినేని కర్ణ కుమార్, పోటు ప్రసాద్, సమితి సభ్యులు బండి సురేష్, గోవిందరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, సీపీఐ నగర కమిటీ సభ్యులు చల్లా మరియదాసు తదితరులు ఉన్నారు. సీపీఐ జాతీయ నాయకురాలు అక్కినేని వనజ ఆదివారం గుంటూరుకు విచ్చేసి పచ్చల శ్రీనివాసరావు కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం, సానుభూతి తెలియజేశారు. వారికి ధైర్యం చెప్పారు. సీపీఐ సీనియర్ నాయకులు వెలువోలు సాంబశివరావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.

సమాజ నిర్దేశకులు 'ఉపాధ్యాయులు': ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆధునిక ప్రపంచంలో సమాజ గతిని మార్చగల ఏకైక శక్తి ఉపాధ్యాయులకే ఉంటుందని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ రావు అన్నారు. అంకితభావంతో విద్యార్థులకు చదువుతో పాటు జీవిత గమనాన్ని కూడా నేర్పాలని ఆయన తెలిపారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక గోరంట్లలో ఉన్న నెక్స్ట్‌జెన్ స్కూలు నందు 'పాన్ ఇండియా ఐకానిక్ టీచర్స్ అవార్డ్స్ 2024' వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు రామనాథం అనిల్ కుమార్ మాట్లాడుతూ గత 8 సంవత్సరాల క్రితం స్థాపించిన ఫెడరేషన్ ద్వారా కరోనా సమయంలో వందలాది మంది ప్రైవేటు ఉపాధ్యాయ, అధ్యాపకులకు దాతల సహకారంతో ఆర్థిక సహకారం అందించి వారిలో ధైర్యాన్ని నింపామన్నారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో అంకితభావంతో పని చేస్తున్న ఉపాధ్యాయులను, అధ్యాపకులను గుర్తించి అవార్డులను ప్రధానం చేస్తున్నట్టు వెల్లడించారు. డాక్టర్ కన్న మాస్టర్, డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు, ఇండో అమెరికన్ డాక్టర్ చాగంటి సుబ్బారావు, పాటిబండ్ల విష్ణువర్ధన్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా చిలకా విజయ్ కుమార్

విశాలాంధ్ర-తుళ్లూరు : కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షునిగా తుళ్లూరు మండలం రాయపూడి గ్రామానికి చెందిన చిలక విజయ్ కుమార్‌ను నియమించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. దీనికి సంబంధించి ఉత్తర్వులను శనివారం ఏఐసీసీ ఏపీసీసీ వర్గాలు విజయ్‌కి అందించాయి. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉన్నటువంటి విజయ్ వార్డు స్థాయి నాయకునిగా కాంగ్రెస్ పార్టీలో 20 ఏళ్ల క్రితం ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. తుళ్లూరు మండల ఎస్సీ సెల్ నాయకునిగా, గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా, తుళ్లూరు మండల పార్టీ అధ్యక్షునిగా, తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా, తాడికొండ అసెంబ్లీ అభ్యర్థిగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, పలు జిల్లాల ఇన్‌చార్జ్‌గా పార్టీలో అంచలంచలుగా ఎదిగిన విజయ్ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ నుంచి తాడికొండ అసెంబ్లీ అభ్యర్థిగా పేరు అనౌన్స్ అయిన తరువాత అనివార్యంగా ఆ సీటును కోల్పోయారు. కరోనా సమయంలో కూడా విజయ్ తనకు చేతనైనటువంటి సాయం చేశారు. రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన గుంటూరు జిల్లా అధ్యక్షుని పదవి విజయ్‌కి అప్పగించడంతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు పార్టీ అధ్యక్షురాలు షర్మిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వరద బాధితులకు అండగా శివశక్తి

విశాలాంధ్ర-వినుకొండ: విజయవాడ వరద ముంపు బాధితులకు అండగా శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ నిలిచింది. వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు సూచన మేరకు ఆయన సతీమణి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి సహకారంతో వినుకొండ పురపాలక సంఘం ఆధ్వర్యాన విజయవాడ నగరంలోని వరద ముంపు ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ప్రజలకు ప్రతిరోజు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేస్తున్నారు.

రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

విశాలాంధ్ర-మంగళగిరి : ఈ నెల 14,15 తేదీలలో కోనసీమ అంబేద్కర్ జిల్లా అమలాపురంలో జరిగే 11వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్(మెన్ అండ్ ఉమెన్) క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనే గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ జట్టును ఎంపిక చేశారని గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయ భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సందాని ఆదివారం మంగళగిరి పిట్ జోన్ సెంటర్‌లో ఎంపిక జరిగినట్లుగా తెలిపారు. ఈ జట్టులో 30 మంది మహిళ పవర్ లిఫ్టర్ల, 40 మంది మెన్ పవర్ లిఫ్టర్లు ఎంపికైనట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొని అందరూ పతకాలు సాధించాలని వారు కోరారు. గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ చైర్మన్ ఆర్ఎన్ వంశీకృష్ణ, కోశాధికారి గుమ్మడి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు బి.ప్రసాద్, పి.భాస్కరరావు, బొల్లినేని చంద్రిక, జాయింట్ సెక్రటరీలు ఘట్టమనేని సాయిరేవతి, ఎండీ మస్తాన్ వలి, వలపర్ల శ్రీనాథ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జి.నాగమల్లేశ్వరరావు, ఆళ్ళ పవన్ కుమార్, ఎస్‌కే సుభాని, కె.మధు బాబు, పి.సందీప్, ఎం.సలోమి, రాజులు పాల్గొని ఎంపికైన పవర్ లిఫ్టర్లకు అభినందనలు తెలియజేసినట్లుగా వారు తెలిపారు.

ఇండస్ టవర్స్ సహాయం అభినందనీయం: మంత్రి

విశాలాంధ్ర-పెదకాకాని : ఇండస్ టవర్స్ లిమిటెడ్ ఏపీ సర్కిల్ వరద బాధితులకు సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వచ్చినందుకు అభినందనీయమని కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన పెదకాకాని సుందరయ్య కాలనీలో ఇండస్ టవర్స్ లిమిటెడ్ ఏపీ సర్కిల్ సీఈవో దిలీప్ కుమార్ సహాయ సహకారాలతో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు, నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు చేతుల మీదుగా చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకర్, మండల టీడీపీ అధ్యక్షులు మురళీకృష్ణ, నన్నపనేని శివాజీ తదితరులు పాల్గొన్నారు.

గణనాథులకు ఎమ్మెల్యే పూజలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గణపతి నవరాత్రులను పురస్కరించుకుని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని లక్ష్మీ నగర్, సాయిబాబా నగర్, విఐపి రోడ్, ఏటీ అగ్రహారంలోని జీరో లైన్‌లోని బాల గణేష్, నాయుడుపేట, అరండల్ పేట, కొండయ్య కాలనీ, తదితర మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు వినాయక విగ్రహాలని ఆదివారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు మన అందరి పై ఉండాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో 31 డివిజన్ టీడీపీ అధ్యక్షురాలు దాసరి రమణ, జనసేన అధ్యక్షుడు మధులాల్, ప్రధాన కార్యదర్శి అడపా మాణిక్యాలరావు, గొర్లె శ్రీనివాసరావు, పొట్లూరి శ్రీనివాసరావు, గొర్లె గోపాలకృష్ణ గొర్లె రామారావు, గొర్లె యశ్వంత్ కుమార్, వెంకట సాయి కిరణ్, వెంకట సాయి పవన్, గొర్లె గీత, దాసరి మురళి, నంద కిషోర్, దాసరి వేణుగోపాల్, పొట్లూరి వైష్ణవి, టీనా, కరెళ్ళ శంకర్, సాయి బాబా, శ్రీ బాల గణేష్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా ఐఎంఏ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విజయవాడ వరద ప్రభావిత బాధితులకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) గుంటూరు బ్రాంచ్ అండగా నిలిచింది. మొన్న ముఖ్యమంత్రి సహాయ నిధికి దాదాపు రూ.13 లక్షలు అందించారు. తాజాగా ఇళ్ళలో పేరుకుపోయిన బురద తొలగించేందుకు అవసరమైన 40 వాటర్ ప్రెషర్ మెషీన్లను అగ్నిమాపక శాఖకు అందించి 'మేము సైతం అంటూ' గుంటూరు వైద్యులు అండగా నిలిచారు. స్థానిక గుంటూరు మెడికల్ హాలు నుంచి మెషిన్లను లారీలో విజయవాడలోని అగ్నిమాపక శాఖ ప్రధాన కార్యాలయానికి తరలించారు.

అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: స్థానిక సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో ఆదివారం జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వై.ఎమ్.సి.ఏ. స్థానిక అధ్యక్షులు కె.రామ్ మోహన రావు పాల్గొని అక్షరాస్యత ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. దేశాభివృద్ధికి అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ దాసరి చిట్టిబాబు, గార్డ్స్ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, జెవివి జిల్లా అధ్యక్షులు దార్ల బుజ్జిబాబు పాల్గొన్నారు.